జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 95 విశాఖపట్నం సోమవారం 27 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00

## ఎన్నికలకు ముందు అధికార, ప్రతిపక్షాల మధ్య

# రోజుకో వివాదం



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు ముందు అధికార, ప్రతిపక్షాల మధ్య రోజుకో వివాదం పుట్టుకొస్తుంది.. నకిలీ ఓట్లు, ఓట్ల గల్లంతుపై ఇప్పటికే రెండు పార్టీలు పరస్పర ఫిర్యాదులు చేసుకున్నాయి. తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేస్తున్నారని ఇరు పార్టీలు విమర్శలు చేసుకుంటున్నాయి.. ఈ పంచాయతీ కాస్తా కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల తర్వాత ఈ వివాదం మరింత ముదిరింది. తాజాగా తెలుగుదేశం-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో పైనా కొత్త వివాదం మొదలైంది. తెలుగుదేశం-జనసేన పొత్తు ప్రకటనకు ముందు టీడీపీ రాజమండ్రి వేదికగా మినీ మేనిఫెస్టో ప్రకటించింది. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ఆరు హామీలు ప్రకటించారు టీడీపీ అధినేత చంద్రబాబు. చంద్రబాబు స్కిల్ కేసులో అరెస్ట్ కావడానికి ముందు వరకూ మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టింది ఆ పార్టీ.. చంద్రబాబు అరెస్ట్‌తో పార్టీ కార్యక్రమాలు పూర్తిగా నిలిచిపోయాయి.. ఆ తర్వాత జనసేనతో పొత్తుతో మేనిఫెస్టో స్వరూపం కూడా మారింది.. తెలుగుదేశం-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించారు. మొత్తం 11 అంశాలతో రూపొందించిన మేనిఫెస్టోకు ఇరు పార్టీల అధ్యక్షుల ఆమోదంతో ప్రజల్లోకి తీసుకెళున్నారు. ఇంటింటికీ వెళ్తున్న కార్యకర్తలు మేనిఫెస్టోపై కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. చంద్రబాబు సంతకాలతో ఉన్న హామీ పత్రాలు పంపిణీ చేయడం, ప్రజల నుంచి వివరాలు సేకరించడంపై వైసీపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తుంది. (మిగతా 2లో..)

## రేణిగుంట ఎయిర్‌పోర్టులో ప్రధాని మోదీకి స్వాగతం పలికిన గవర్నర్, సీఎం జగన్



తిరుపతి: రేణిగుంట ఎయిర్‌పోర్టుకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేరుకున్నారు. ప్రధాని మోదీకి ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. తిరుమలకు ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ గవర్నర్ బయల్దేరారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి సీఎం జగన్ గన్నవరానికి తిరుగు ప్రయాణమయ్యారు. తిరుపతిలో మోదీ రెండు రోజులు పర్యటించనున్నారు. తిరుమలలోని శ్రీ రచనా అతిథి గృహానికి మోదీ చేరుకోనున్నారు. అంతకు ముందు ప్రధాని మోదీ తిరుపతి పర్యటన నేపథ్యంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు.


## సుప్రీం కోర్టులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి



ఢిల్లీ: సుప్రీం కోర్టు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ హాజరయ్యారు. అలాగే భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టులో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము పలు అంశాలపై ప్రసంగించారు. అనంతరం రాష్ట్రపతి ముర్ము, సీజేఐ చంద్రచూడ్ మొక్కలు నాటారు.

## కాలుష్యం కోరల్లో దేశ రాజధాని..

### ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం..!




న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం కోరలు చాస్తోంది. నగరంలో రోజురోజుకు కాలుష్య తీవ్రత పెరిగిపోతున్నది. వాహనాలు, పరిశ్రమల నుంచి వెలువడే పొగకు తోడు, పంజాబ్ సహా పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల కాల్చివేత కూడా ఢిల్లీకి శాపంగా మారింది. దాంతో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ తీవ్ర స్థాయికి పెరిగిపోతున్నది. ఆదివారం ఉదయం ఢిల్లీలో ఓవరాల్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 393 గా ఉన్నది. ఇవాళ ఉదయం 7 గంటలకు జహంగీర్‌పురి ఏరియాలో అత్యధికంగా 450 ఏక్యూఐ నమోదైంది. బవానా అశోక్ విహార్, ఆనంద్ విహార్ ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఈ స్థాయిల వాయు కాలుష్యాన్ని తీవ్ర కాలుష్యంగా చెప్పవచ్చు. అదేవిధంగా ఐటీవో ప్రాంతంలో 382, ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం దగ్గర 360 ఏక్యూఐ నమోదైంది. అంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉన్నదని అర్థం. కాగా, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 100 లోపు ఉంటే దాన్ని కాలుష్య రహిత వాతావరణంగా చెప్పవచ్చు. ఏక్యూఐ 100 నుంచి 200 వరకు ఉంటే ఓ మోస్తరు కాలుష్యంగా పేర్కొంటారు. ఏక్యూఐ 200 నుంచి 300 వరకు ఉంటే కాలుష్య భరిత వాతావరణంగా చెబుతారు. ఏక్యూఐ 300 నుంచి 400 వరకు ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉన్నదని, ఏక్యూఐ 400 నుంచి 500 వరకు ఉంటే తీవ్రమైన వాయు కాలుష్యంగా చెప్తారు.

## ఆరుగురు పోలీసులపై సస్పెండ్ వేటు..!




న్యూఢిల్లీ : గతేడాది ప్రధాని మోడి పంజాబ్ పర్యటనలో భద్రతా వైఫల్యం ఘటనకు సంబంధించి మరో ఆరుగురు పోలీసులను పంజాబ్ హెూంశాఖ సస్పెండ్ చేసింది. సస్పెండ్ అయిన వారిలో ఫిరోజ్‌పూర్ జిల్లా ఎస్పీతోపాటు ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు ఇన్‌స్పెక్టర్, ఎస్సై, ఏఎస్సై ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి రెండు రోజుల క్రితం అప్పటి ఫిరోజ్‌పూర్ (ప్రస్తుతం ఆయన బఠిండా ఎస్పీ) జిల్లా ఎస్పీని సస్పెండ్ చేసింది. దీంతో మొత్తంగా ఏడుగురు పంజాబ్ పోలీసులపై వేటు పడింది. ఏం జరిగిందంటే .. గతేడాది జనవరి 5 న పంజాబ్‌లో ప్రధాని పర్యటించారు. బటిండా విమానాశ్రయంలో దిగిన ఆయన హెలికాప్టర్‌లో హుస్సేనివాలాకు వెళ్లాల్సి ఉంది. కానీ వాతావరణం అనుకూలించకపోవడంతో ప్లాన్ మార్చుకొని రోడ్డు మార్గంలో ప్రయాణించాలని నిర్ణయించుకున్నారు. (మిగతా 2లో..)

## నేడు ఢిల్లీకి చంద్రబాబు



హైదరాబాద్ : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఢిల్లీ వెళ్లనున్నారు. నవంబర్ 27న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కుమారుడి వివాహ రిసెప్షన్‌కు బాబు హాజరవుతారు. లూథ్రా గత కొన్నేళ్లుగా చంద్రబాబుకు సన్నిహితులు. ఈ నేపథ్యంలో ప్రత్యేక ఆహ్వానం మేరకు బాబు తన సతీమణి భువనేశ్వరితో కలిసి రిసెప్షన్‌కు హాజరుకానున్నారు.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి చేరుకుంటారు. అదే రోజు రాత్రి ఢిల్లీలోని ఒక హెూటల్‌లో జరిగే రిసెప్షన్‌కు హాజరవుతారు. మంగళవారం సాయంత్రం ఢిల్లీ నుంచి బయల్దేరి హైదరాబాద్‌కు చేరుకుంటారు. చంద్రబాబు కేసులకు సంబంధించి హైకోర్టుల్లో సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపిస్తున్న విషయం తెలిసిందే.

## ఐపీఎల్-2024.. అన్ని ఫ్రాంచైజీల రిటెన్షన్ రిలీజ్



హైదరాబాద్: ఐపీఎల్ 2024 సీజన్ కోసం ఐపీఎల్ ఫ్రాంచైజీలు ఆటగాళ్లను రిలీజ్ చేసేందుకు, రిటైన్ చేసుకునేందుకు ఆదివారంతో గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో, మొత్తం 10 ఫ్రాంచైజీలు తాము విడుదల చేస్తున్న, అట్టిపెట్టుకుంటున్న ఆటగాళ్ల జాబితాలను ప్రకటించాయి. గుదిబండల్లా మారిన ఆటగాళ్లను వదిలించుకోవడంతో పాటు, గెలుపు గుర్రాలు అనదగ్గ ఆటగాళ్లను ఫ్రాంచైజీలు నిలుపుకున్నాయి. కాగా, విడుదల చేసిన ఆటగాళ్లను ఈ నెల 19న దుబాయ్ లో నిర్వహించే వేలంలో ఫ్రాంచైజీలు కొనుగోలు చేసే వీలుంటుంది.

ఏ జట్టు ఎవరిని విడుదల చేసింది. ఎవరిని అట్టిపెట్టుకుందంటే..

చెన్నై సూపర్ కింగ్స్‌విడుదల చేసిన ఆటగాళ్లు:
బెన్ స్టోక్స్, అంబటి రాయుడు, డ్వేన్ ప్రిటోరియస్, భగత్ వర్మ, సుభ్రాంశు సేనాపతి, ఆకాశ్ సింగ్, కైల్ జేమీసన్, సిసాండా మగాలా. అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు:
మహేంద్ర సింగ్ ధోనీ (కెప్టెన్), డెవాన్ కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, అజింక్యా రహానే, షేక్ రషీద్, రవీంద్ర జడేజా, మిచెల్ శాంట్నర్, మొయిన్ అలీ, శివం దూబే, నిశాంత్ సంధు, అజయ్ మండల్, రాజ్యవర్ధన్ హంగార్గేకర్, దీపక్ చహర్, మహీశ్ తీక్షణ, ముఖేశ్ చౌదరి, ప్రశాంత్ సోలంకి, సిమర్జిత్ సింగ్, తుషార్ దేశ్ పాండే, మతీశ పతిరణ.

గుజరాత్ టైటాన్స్‌విడుదల చేసిన ఆటగాళ్లు:
యశ్ దయాళ్, కేఎస్ భరత్, శివమ్ మావి, ఉర్విల్ పటేల్, ప్రదీప్ సంగ్వాన్, ఒడియన్ స్మిత్, అల్జారీ జోసెఫ్, దసున్ షనక. అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు:
హార్దిక్ పాండ్యా (కెప్టెన్), డేవిడ్ మిల్లర్, శుభ్ మాన్ గిల్, మాథ్యూ వేడ్, వఅద్ధిమాన్ సాహా, కేన్ విలియమ్సన్, అభినవ్ మనోహర్, బి.సాయి సుదర్శన్, దర్శన్ నల్కండే, విజయ్ శంకర్, జయంత్ యాదవ్, రాహుల్ తెవాటియా, మహ్మద్ షమీ, నూర్ అహ్మద్, సాయి కిశోర్, రషీద్ ఖాన్, జోష్ లిటిల్, మోహిత్ శర్మ.

సన్ రైజర్స్ హైదరాబాద్‌విడుదల చేసిన ఆటగాళ్లు:
హ్యారీ బ్రూక్, సమర్థ్ వ్యాస్, కార్తీక్ త్యాగి, వివ్రాంత్ శర్మ, అకీల్ హొసీన్, అదిల్ రషీద్.
అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు:
ఐడెన్ మార్ క్రమ్ (కెప్టెన్), అబ్దుల్ సమద్, రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, హెన్రిచ్ క్లాసెన్, మయాంక్ అగర్వాల్, అన్మోల్ ప్రీత్ సింగ్, ఉపేంద్ర సింగ్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, అభిషేక్ శర్మ, మార్కో యన్సెన్, వాషింగ్టన్ సుందర్, సన్వీర్ సింగ్, భువనేశ్వర్ కుమార్, టి.నటరాజన్, మయాంక్ మార్కండే,

SNEHA MACS
స్నేహ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
(Redd . No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
PAY BACK TO SOCIETY SNEHA CLUB
డిసెంబర్ 6న బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి జ్ఞాపకార్థం
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ పై 13% వడ్డీ ఇవ్వబడును.
ఈ సువర్ణావకాశం డిసెంబర్ 31 వరకు డిపాజిట్ చేసిన వారికి మాత్రమే
ఆంధ్రప్రదేశ్ - విశాఖపట్నం : 0891-2791205, 9246663046, 7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ- హైదరాబాద్: 040-29299989,7660027682 పొన్నూరు: 9618444604
ఆంధ్రప్రదేశ్ డోర్ నెం. 50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం- 530016
తెలంగాణ: డోర్. నెం. 6-29-3, మూడవ అంతస్తు, దేలత్ ప్లాజా, లక్డికపూల్. హైదరాబాద్ -500004
E-mail:snehamacsltd@gmail.com

## గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా కు గజమాలతో ఘనంగా స్వాగతం పలికిన వార్డు ప్రజలు



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి : కడప జిల్లా బద్వేల్ పట్టణంలోని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో రామాంజనేయ నగర్ సచివాలయం పరిధిలో మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఈగ యద్దారెడ్డి, వార్డు కౌన్సిలర్ కరీముల్లా వారి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా విచ్చేసి గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల తో మమేకమై వారికి అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గడిచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధిని వివరించారు విద్యా వైద్యం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేయడంతో పాటు దేశంలో ఎక్కడ అమలులో లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ బాబ్జి, ఎస్సీ ఎస్టీ మార్టిన్ నెంబర్ నారాయణ, రమణయ్య, మురళి సత్యనారాయణ నరసింహులు జకరయ్య బాలయ్య తదుపరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ రచన అంబేద్కర్ మనకు అందించిన వరం

**తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు**
**ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు**



చీరాల, నవంబర్ 26, ప్రజాపాలన : ప్రజలందరికీ సమన్యాయం జరిగేలా, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా, దేశానికి దిక్సూచిగా ఉం డేలా, భారత రాజ్యాంగ రచన చేసి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మనకు వరంగా ఇచ్చారని, తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు అన్నారు. రెవె న్యూ కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను, అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటా నికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచనకై చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరి కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**శిబిరానికి 475మంది హాజరు**
**215మందికి శస్త్ర చికిత్సల కు రిఫర్**



మార్టూరు(పర్చూరు), నవంబర్ 26, ప్రజాపాలన : పర్చూరు నియోజకవర్గ పరిధిలోని, మార్టూరు మండలం వలపర్ల గ్రామంలోని, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో, ఆదివారం ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో, నిర్వహిం చిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి, విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి 475 మంది హాజరు కాగా, 215 మందికి శస్త్ర చికిత్సకు వైద్యులు రిఫర్ చేశారు. క్యాంపుకు వచ్చిన వారికి, రక్త,బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. పురుషులకు, మహిళలకు వేర్వేరు గా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి, స్వర్గీయ ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాని కి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్ల మెంటు ఉపా ధ్యక్షులు తొండెపు ఆదినారాయణ మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సేవలందించడంలో, ఎమ్మెల్యే ఏలూరికి సాటి ఎవ రూ లేరన్నారు. ప్రజాఆరోగ్యం పట్ల ఒక బాధ్యతగా, నెలనెలా నిరంతరం కంటి వైద్య శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, ప్రజల అభి మానాన్ని ఎమ్మెల్యే ఏలూరి చూరగొన్నారన్నారు. మచ్చలేని నాయకుడిగా, సేవే పరమావధిగా, ప్రతి ఇంటికి బిడ్డగా ఉన్నాడన్నారు. ప్రతి ఒక్కరి కి కంటి వెలుగుగా ఏలూరి నిలిచాడన్నారు. 15 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ, లక్ష మందికి కంటి వైద్యం అందించడమే లక్ష్యం గా, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తుండటం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటి నాగే శ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కామేపల్లి హరిబాబు, బషీర్ గుంటి వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బారావు, రజాక్, గౌస్, సాగర్, జంజ నం సాయి, శివరాత్రి శ్రీను, మణి, పెంటల శ్రీను, రవి, శరత్, చిరంజీవి, కోటేశ్వరరావు, సాంబయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుక



నరసాపురం, నవంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం భారతీయ యువజన మరియు క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ గౌతమి జూనియర్ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ఎం ఫాజిల్, పట్టణ ఎస్సై బిఎస్.బి.ఆర్ ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ కేసరి గంగరాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు తాసిల్దార్ ఎస్ఎం ఫాజిల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, ప్రతి ఒక్కరు తమ హక్కుల కోసం స్వచ్ఛందం గా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చినిమిల్లి దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఆచాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆధరణ ఫౌండేషన్ నరసాపురం అధ్యక్షుడు పసుపులేటి గణేష్, ఉపాధ్యక్షురాలు చందలవాడ దివ్య, వాలంటీర్లు నిర్వహించారు.

## ప్రజాబంధు ప్రగడకోటయ్య సేవలు చిరస్మరణీయం: చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ్



చీరాల, నవంబర్ 26, ప్రజాపాలన : చేనేతల అభ్యున్నతికి, చీరాల నియోజకవర్గ అభివృద్ధి కి, స్వర్గీయ ప్రజాబంధు ప్రగడ కోటయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. ప్రజాబంధు ప్రగడ కోటయ్య 28వ వర్ధంతి సందర్భంగా, ప్రగడ కోటయ్య విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభకు, హాజరైన ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడుతూ, ప్రజాబంధు ప్రగడ కోటయ్య సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర బీసీ కమిషన్ మెం బర్ అవ్వారు ముసలయ్య, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సల్లూరి అనిల్, జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, మాజీ సర్పంచ్ చుండూరు వాసు, దామర్ల శ్రీకృష్ణ, మునిసిపల్ కౌన్సిలర్, వార్డు ఇంచా ర్జీలు, నియోజకవర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా టెన్నికాయిట్ కమిటీ నూతన చైర్మన్ గా డాక్టర్ తాడివలస దేవరాజు



చీరాల, నవంబర్ 26, ప్రజాపాలన : బాపట్ల జిల్లా టెన్నికాయిట్ కమిటీ నూతన చైర్మన్ గా, చీరాల శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు ఎన్నుకోబడ్డారు. బాపట్ల జిల్లా నుండి టెన్నికాయిట్ క్రీడాకారులను, రాష్ట్ర, జాతీయస్థాయిలలో, ఆదేవిధం గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని, నూతన జిల్లా చైర్మన్ డాక్టర్ తాడివలస దేవరాజు, సెక్రెటరీ కొల్లయ్య లు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ సత్యనారాయణ ఆదేశాల మేరకు, ప్రకాశం జిల్లా సెక్రెటరీ కేవీఎస్ శ్రీకాంత్ అబ్జర్వర్ గా,బాపట్ల ఒలింపిక్ అసోసియేషన్, బాపట్ల డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో, బాపట్ల జిల్లా టెన్నికాయిట్ నూతన కమిటీ ఎన్నిక చీరా లలోని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి ఛాంబర్ నందు జరిగింది.నూతన చైర్మన్ గా డాక్టర్ తాడివలస దేవరాజు, ప్రెసిడెంట్ గా వై.సాంబశి వరావు, సెక్రటరీగా బి.కొల్లయ్య, వైస్ ప్రెసిడెంట్లుగా బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాసరావు, ఏ.అలేఖ్య, ఆసియా బేగం, వై.ప్రకాష్, ట్రెజరర్ గా సంజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆర్.శిరీష, జాయింట్ సెక్రెటరీలు గా డి.వి.ప్రసాద్, పి.కోటేశ్వరమ్మ, వీరారెడ్డి, రత్నబాబు, నరేంద్ర, మెంబర్లుగా ప్రమీల, రవిరాజు, మెర్సీ, మస్తాన్, గంగాధర్, రవిచంద్ర, మహేష్‌బాబు, ప్రభాకర్, ఆంద్రియ, కోచ్ గా పద్మ ఎన్నుకోబడ్డారు.

## నాణ్యత ప్రమాణాలతో సేవలందించాలి: చీరాల ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి



చీరాల, నవంబర్ 26, ప్రజాపాలన : నాణ్యత ప్రమాణాలతో వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని,చీరాల ఎమ్మెల్యే కరణం బల రామకృష్ణమూర్తి హోటల్ నిర్వాహకులు ఆర్టిఏ ఏజెంట్ చంద్ర కు సూచించారు.చీరాల ముంతావారి సెంటర్ నందు, ఆర్టీఏ ఏజెంట్ చంద్ర నూతనంగా ఏర్పాటు చేసిన, మా పల్లె రుచులు ఫ్యామిలీ హోటల్ ను, చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరణం బలరామ్ మాట్లాడుతూ, చీరాలలో పర్యాటక రంగం బాగా అభివృద్ధి చెందుతూ ఉందని, పర్యాటకులకు, ఆహార ప్రియులకు, చీరాల ప్రాంత ప్రజలకు, మంచి రుచి కలిగిన ఆహార వంటకాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో మునిసి పల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్ బాబు, డాక్టర్ తాడివలస దేవరాజు, చీమకుర్తి బాలకృష్ణ, గోలి జగదీష్ కుమార్, గోలి గంగాధర్, గుంటూరు అనిల్, సల్లూరి అనిల్, వాసిమళ్ళ బ్రదర్స్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన భారతి కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



చీరాల, నవంబర్ 26, ప్రజాపాలన : చీరాల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, రాజ్యాంగ దినోత్సవం అండ్ “వరకట్న వ్యతి రేక దినోత్సవాలను పురస్కరించుకొని ఉడ్ నగర్ లోని, విజ్ఞాన భారతి జూనియర్ కళాశాలలో, కళాశాల సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ మాజీ మేజర్ తోట రోశయ్య అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.రాజ్యాంగ దినోత్సవ విశిష్టత గురించి, వరకట్న నిషేధ చట్టం, మోటా ర్ వాహనాల చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టాలతో పాటుగా, వివిధ చట్టాలను గురించి, విద్యార్థినీ విద్యార్థుల కు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు శ్రీకాంత్ ఠాకూ ర్, బి.అమృత్ కుమార్, ఏ.స తీష్ రెడ్డి, ప్యానెల్ అడ్వకేట్లు యస్ కె.సిరాజ్, జి.కె.ఈశ్వరి రెడ్డి, పీ.యల్.వి. యస్.డి.మతీన్, అధ్యాపకులు కె.హరీష్ కుమార్, శివరామ్, విద్యార్థి నీ, విద్యార్థులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు పోలీసులపై సస్పెండ్ వేటు..!

(మొదటి పేజీ తరువాయి)

అదే సమయంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జోరువానలో రైతన్నలంతా ఫ్లై ఓవర్ ను దిగ్బంధించి నిరసన తెలుపుతున్నారు. అయితే వాతావరణం అనుకూలించలేదని నిర్ణయాన్ని మార్చుకొని ఆ ఫ్లై ఓవర్ పై వచ్చిన ప్రధాని కాన్వాయ్ స్మారక చిహ్నం నుండి 30 కిలోమీటర్ల దూరంలో ఉండగానే అన్నదాతల ఆందోళన చూసి ఆగింది. 20 నిముషాలపాటు కాన్వాయ్ నిలిచింది. ప్రధాని కాన్వాయ్ కు ఆటంకం కలగడం పై కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. దీనిపై రాష్ట్రం నుండి తక్షణ నివేదికను కోరింది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. గతేడాది జనవరి 12న సుప్రీంకోర్టు స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేసింది. విచారణ జరిపిన కమిటీ.. పోలీసుల విధి నిర్వహణలో లోపాలున్నట్లు సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించింది. దాని ఆధారంగా పంజాబ్ హెూంశాఖ పోలీసు సిబ్బందిపై చర్యలు చేపట్టింది. గతేడాది ప్రధాని మోడి పంజాబ్ పర్యటనలో భద్రతా వైఫల్యం కారణంగా.. మరో ఆరుగురు పోలీసులను పంజాబ్ హెూంశాఖ సస్పెండ్ చేసింది.

## రోజుకో వివాదం

(మొదటి పేజీ తరువాయి)

**అధికారంలోకి వస్తే ఎంత లబ్ది చేస్తామో చెబుతూ లెటర్లు**

తెలుగుదేశం-జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను రెండు పార్టీల నేతలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇంటింటికీ వెళ్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఉమ్మడి మేనిఫెస్టోలో మొత్తం 11 అంశాలున్నాయి. వాటిలో టీడీపీ ముందుగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నేరుగా నగదు బదిలీ జరిగే పథకాలున్నాయి. మహిళలు, రైతులు, యువతకు సంబంధించిన హామీల్లో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసేలా హామీ ఇస్తున్నారు. ఇలా ఇంటింటికీ వెళ్తున్నప్పుడు ఆ ఇంట్లో ఉన్నవారి డేటా తీసుకుంటున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. డేటా తీసుకుని ఒక యాప్‌లో నమోదు చేస్తే ఓటీపీ వస్తుందని అంటున్నారు. ఇలా ఓటీపీ ద్వారా వచ్చే లింక్‌ను ఓపెన్ చేస్తే భవిష్యత్తుకి గ్యారంటీ కార్డు వస్తుంది. ఈ కార్డులో ఆ కుటుంబానికి కంగ్రాట్స్ చెప్పి 2024 జూన్ నుంచి ఎంత మొత్తం నగదు జమ చేస్తారో చెబుతున్నట్లు చంద్రబాబు సంతకం చేసినట్లుగా ఇస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఒక కుటుంబంలో చదువుకునే విద్యార్థులు,18 ఏళ్ళు నిండిన మహిళలు, రైతులు ఎవరెవరు ఉంటే వారికి ఏడాది మొత్తంలో ఇచ్చే నగదును చూపిస్తూ గ్యారంటీ కార్డులు ఇస్తున్నారు. ఇలా ప్రజల దగ్గర డేటా తీసుకోవడం సైబర్ క్రైమ్ కిందకి వస్తుందని వైసీపీ ఆరోపిస్తోంది. ప్రజల ఓటర్ కార్డులు తీసుకుని ఇలా ఇవ్వడం ఎన్నికల కమిషన్ రూల్స్ కు విరుద్ధం అనేది వైసీపీ వాదన. ప్రజల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా తెలుగుదేశం పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. రాజంపేట నియోజకవర్గంతో పాటు చాలా ప్రాంతాల్లో ఇలా ఇంటింటికీ ఇస్తున్న కరపత్రాలు పంపిణీ చేస్తున్నట్లు వైసీపీ నేతలు ఆధారాలు చూపిస్తున్నారు. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామంటూ పేర్కొంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ మేనిఫెస్టో అమలు సరిగా చేయలేదని.. వైసీపీ 99 శాతం హామీలు నెరవేర్చిందని చెబుతున్నారు. చంద్రబాబు సంతకాలతో ఇచ్చిన గ్యారంటీ పత్రాలు కూడా ఎన్నికల తర్వాత పక్కనపడేస్తారని వైసీపీ నేతలు ఎద్దేవా చేస్తున్నారు.

## పట్టణ ప్రజలకు ఉచిత సేవలు





గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో అవసరమైన వారికి శాంతి రథం మరియు బాడీ ఫ్రీజర్లను ఉచితంగా అందించుటకు మానవత సంస్థ వారు ముందుకు రావడం గొప్ప విషయం అని గుంటూరు ఇంటెలిజెన్స్ డిఎస్పి గోలి లక్ష్మయ్య అన్నారు .ఆదివారం ఎకో హౌస్ లో జరిగిన కార్యక్రమంలో బాడీ ఫ్రీజర్ కు ఆయన ప్రారంభోత్సవం చేశారు. అలాగే శాంతిరథాన్ని కొమ్మినేని కమల కుమారి ప్రారంభించారు. ఈ సేవలు ప్రజలకు ఎల్లప్పుడూ ఉచితంగా అందుబాటులో ఉంటాయని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మానవత సంస్థ అధ్యక్షులు డాక్టర్ బి శరత్ బోస్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి మానవత సంస్థ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. న్యాయవాది కామేపల్లి కృషి బాబు మాట్లాడుతూ బాపట్లలో మానవత సంస్థ తరపున ఉచిత సేవలు అందించడం శుభ పరిణామం అని చెప్పారు .సంస్థ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ యువతలో మానవ విలువలను పెంపొందించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు .పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వి యస్ రఘురాం మాట్లాడుతూ పర్యావరణం, వాతావరణ మార్పు వంటి అంశాలపై ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంకా ప్రాణాధార ట్రస్టు చైర్మన్ కే పుండరీకాక్షయ్య,మానవత సంస్థ సంయుక్త కార్యదర్శి ప్రసన్నాంజనేయులు ముప్పలనేని లక్ష్మి సీతాంబ, గోరంట్ల శాంతారాం ,డాక్టర్ శ్రీనివాస్, కేశవులు,గురజాల శ్రీనివాసరావు ,ఎల్ వెంకట్రావు ప్రసంగించారు. మానవత సంస్థ బాధ్యులు కొమ్మినేని శ్రీనివాసరావు ,మానం అప్పారావు, జీవి తదితరులు పాల్గొన్నారు

# ఐపీఎల్-2024.. అన్ని ఫ్రాంచైజీల రిటెన్షన్ రిలీజ్

(మొదటి పేజీ తరువాయి)
ఉమ్రాన్ మాలిక్, ఫజల్ హక్ ఫరూఖీ. సన్ రైజర్స్ జట్టు షాబాజ్ అహ్మద్ ను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు నుంచి తీసుకుంది.

ఢిల్లీ క్యాపిటల్స్‌విడుదల చేసిన ఆటగాళ్లు:
రిలీ రూసో, చేతన్ సకారియా, రోవ్ మాన్ పావెల్, మనీశ్ పాండే, ఫిల్ సాల్ట్, ముస్తాఫిజూర్ రెహ్మాన్, కమలేశ్ నాగర్ కోటి, రిపల్ పటేల్, సర్ఫరాజ్ ఖాన్, అమన్ ఖాన్, ప్రియమ్ గార్గ్. అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు: రిషబ్ పంత్, డేవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్, పృథ్వీ షా, అభిషేక్ పోరెల్, అక్షర్ పటేల్, లలిత్ యాదవ్, యశ్ ధూల్, ప్రవీణ్ దూబే, వికీ ఓస్త్వాల్, ఆన్రిచ్ నోర్ట్యా, కుల్దీప్ యాదవ్, లుంగీ ఎంగిడి, ఖలీల్ అహ్మద్, ఇషాంత్ శర్మ, ముఖేశ్ కుమార్. రాజస్థాన్ రాయల్స్‌విడుదల చేసిన ఆటగాళు: జో రూట్, అబ్దుల్ బాసిత్, జాసన్ హోల్డర్, ఆకాశ్ వశిష్ట్, కుల్దీప్ యాదవ్, ఒబెద్ మెకాయ్, మురుగన్ అశ్విన్, కేసీ కరియప్ప, కేఎం ఆసిఫ్.

అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు:
సంజు శాంసన్ (కెప్టెన్), జోస్ బట్లర్, షిమ్రోన్ హెట్మెయర్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ పోరెల్, రియాన్ పరాగ్, డోనోవాన్ ఫెరీరా, కునాల్ రాథోడ్, రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ సేన్, నవదీప్ సైనీ, ప్రసిద్ధ్ కృష్ణ, సందీప్ శర్మ, ట్రెంట్ బౌల్ట్, యజువేంద్ర చహల్, ఆడమ్ జంపా. రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆవేశ్ ఖాన్ ను లక్నో సూపర్ జెయింట్స్ నుంచి తీసుకుంది.

కోల్ కతా నైట్ రైడర్స్‌విడుదల చేసిన ఆటగాళ్లు:
షకీబ్ అల్ హసన్, లిట్టన్ దాస్, ఆర్య దేశారు, డేవిడ్ వీస్, నారాయణ్ జగదీశన్, మన్ దీప్ సింగ్, కుల్వంత్ ఖేజ్రోలియా, శార్దూల్ ఠాకూర్, లాకీ ఫెర్గుసన్, ఉమేశ్ యాదవ్, టిమ్ సౌథీ, జాన్సన్ చార్లెస్.

అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు:
నితీశ్ రాణా, రింకూ సింగ్, రహ్మనుల్లా గుర్బాజ్, శ్రేయాస్ అయ్యర్, జాసన్ రారు, సునీల్ నరైన్, సుయాశ్ శర్మ, అనుకూల్ రారు, ఆండ్రీ రస్సెల్, వెంకటేశ్ అయ్యర్, హర్షిత్ రాణా, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి.

లక్నో సూపర్ జెయింట్స్‌విడుదల చేసిన ఆటగాళ్లు:
జయదేవ్ ఉనద్కట్, డేనియల్ సామ్స్, మన్నన్ వోరా, స్వప్నిల్ సింగ్, కరణ్ శర్మ, అర్పిత్ గులేరియా, సూర్యాన్ష్ షెడ్గే, కరుణ్ నాయర్. అట్టిపెట్టుకున్న ఆటగాళు: కేఎల్ రాహుల్ (కెప్టెన్), క్వింటన్ డికాక్, నికోలాస్ పూరన్, ఆయుష్ బదోనీ, కైల్ మేయర్స్, మార్కస్ స్టొయినిస్, దీపక్ హుడా, రవి బిష్ణోయ్, నవీనుల్ హక్, కృనాల్ పాండ్యా, యుధ్ వీర్ సింగ్, ప్రేరక్ మన్కడ్, యశ్ ఠాకూర్, అమిత్ మిశ్రా, మార్క్ ఉడ్, మయాంక్ యాదవ్, మొహిసిన్ ఖాన్. లక్నో జట్టు దేవదత్ పడిక్కల్ ను రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తీసుకుంది.

ముంబయి ఇండియన్స్‌విడుదల చేసిన ఆటగాళ్లు:
మహ్మద్ అర్షద్ ఖాన్, రమణ్ దీప్ సింగ్, హృతిక్ షోకీన్, రాఘవ్ గోయల్, జోఫ్రా ఆర్చర్, ట్రిస్టాన్ స్టబ్స్, డువాన్ యన్సెన్, జే రిచర్డ్సన్, రిలే మెరిడిత్, క్రిస్ జోర్డాన్, సందీప్ వారియర్.

అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు:
రోహిత్ శర్మ (కెప్టెన్), డివాల్డ్ బ్రెవిస్, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, టిమ్ డేవిడ్, విష్ణు వినోద్, అర్జున్ టెండూల్కర్, కామెరాన్ గ్రీన్, శామ్స్ ములానీ, నేహాల్ వధేరా, జస్ప్రీత్ బుమ్రా, కుమార్ కార్తికేయ, పియూష్ చావ్లా, ఆకాశ్ మధ్వాల్, జాసన్ బెహ్రెండార్ఫ్. ముంబయి జట్టు రొమారియో షెపర్డ్ ను లక్నో జట్టు నుంచి తీసుకుంది.


రాయల్ చాలెంజర్స్ బెంగళూరువిడుదల చేసిన ఆటగాళ్లు:
వనిందు హసరంగ, హర్షల్ పటేల్, జోష్ హేజెల్ వుడ్, ఫిన్ అలెన్, మైకేల్ బ్రేస్వెల్, డేవిడ్ విల్లీ, వేన్ పార్నెల్, సోను యాదవ్, అవినాశ్ సింగ్, సిద్ధార్థ్ కౌల్, కేదార్ జాదవ్.

అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు:
ఫాఫ్ డుప్లెసిస్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, గ్లెన్ మ్యాక్స్ వెల్, రజత్ పాటిదార్, అనుజ్ రావత్, దినేశ్ కార్తీక్, సుయాశ్ ప్రభుదేశారు, విల్ జాక్స్, మహిపాల్ లమ్రోర్, కర్ణ్ శర్మ, మనోజ్ బందగీ, వైశాఖ్ విజయ్ కుమార్, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, రీస్ టాప్లే, హిమాన్షు శర్మ, రాజన్ కుమార్. బెంగళూరు జట్టు మయాంక్ దాగర్ ను సన్ రైజర్స్ నుంచి తీసుకుంది.

పంజాబ్ కింగ్స్‌విడుదల చేసిన ఆటగాళ్లు:
మోహిత్ రాఠీ, రాజ్ బవా, షారుఖ్ ఖాన్, భానుక రాజపక్స, బల్ తేజ్ సింగ్.

అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు:
శిఖర్ ధావన్ (కెప్టెన్), మాథ్యూ షార్ట్, ప్రభ్ సిమ్రన్ సింగ్, జితేశ్ శర్మ, సికందర్ రజా, రిషి ధావన్, లియామ్ లివింగ్ స్టన్, అథర్వ తైదే, అర్షదీప్ సింగ్, నాథన్ ఎల్లిస్, శామ్ కరన్, కగిసో రబాడా, హర్ ప్రీత్ బ్రార్, రాహుల్ చహర్, హర్ ప్రీత్ భాటియా, విద్వత్ కావేరప్ప, శివమ్ సింగ్.

## క్యాన్సర్ రోగికి శుభంకర మానవ మహోదయ క్షేత్రం అర్ధిక సహాయం



గుడివాడ : పరోపకారం పరమార్థం అనే సూక్తితో శుభంకర మానవ మహోదయ క్షేత్రం వ్యవస్థాపకులు రామిశెట్టి మురళీ నెతృతంలో అయన కూమార్డు, కూమార్తై రామిశెట్టి రాయుడు, శీతల్ వితరణతో కాన్సర్ రోగి పోతుల కాంతరావుకు అర్ధిక సహయం అందించం అభినందనీయమాని జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, పాలంకి సారధిలు అన్నారు. ఆదివారం స్థానిక పెద్దఎరికిపాడ్డులోని రామిశెట్టి మురళీ స్వగృహంలో రామిశెట్టి సుబ్రమణ్యనాగేశ్వరరావు జ్ఞాపకార్థం (అన్నా, చెల్లెలు) రాయుడు, శీతల్ వితరణతో క్యాన్సర్ రోగి పోతుల కాంతారావుకు అర్ధిక సహయాని జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, పాలంకి సారధిలు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం క్యాన్సర్ రోగులకు కూడ నెలనెల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు షేక్ కరీం, ముత్యాల రాంబాబు, పెద్దఎరకిపాడ్డు వార్డు పెద్దలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక జ్ఞానమే అంతిమ జ్ఞానం - టిడిపి నాయకులు వెనిగండ్ల రాము



గుడివాడ : ఆధ్యాత్మిక జ్ఞానమే అంతిమ జ్ఞానం అని టిడిపి నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం తట్టివర్రు రోడ్డులోని శ్రీ రమణ మహర్షి పిరమిడ్ ధ్యాన క్షేత్రం 11వ వార్షికోత్సవంలో రమణ మహర్షి పత్రీజీ విగ్రహాని వెనిగండ్ల రాము అవిష్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ నేటి సమాజంలో అసహనం పెరిగిపోయిందన్నారు. మనసుకు చికిత్స చేయగలిగిన ఒకే ఒక మార్గం ధ్యానం. ధ్యానాన్ని సాధన చేయడం ద్వారా మెరుగైన సమాజాన్ని స్థాపించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రమణ మహర్షి పిరమిడ్ ధ్యాన క్షేత్రం సభ్యులు తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

నందిగామ నవంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలోని పార్టీ కార్యాలయంలో బహుజన సేవా స మితి ఆధ్వర్యంలో 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భా గంగాముస్లింఉపాధ్యాయులకుసన్మానంచేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన సమాజ్ పా ర్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పుష్ప రాజ్ పాల్గొని మా ట్లాడుతూ, వివిధ కులాలు, మతాలు, వర్గాలు, జాతు లు వున్న భారత సమాజాన్ని కలిపి ఉంచేందు కు అవ సరమైన అనేక ఏర్పాట్లు డా. బి ఆర్ అంబే ద్కర్ రా జ్యాంగం ద్వారా కల్పించారని, దురదృష్టవ శాత్తు ఇప్ప టి వరకు దేశంలో, రాష్ట్రాల్లో ఏర్పడిన ప్ర భుత్వాలు రాజ్యాంగం సక్రమంగా అమలు చేయడం లో విఫలం అయ్యాయని, రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేసే ప్రభుత్వాలు దేశంలో, రాష్ట్రాల్లో ఏర్ప డినప్పుడే దేశం లో వున్న అన్ని సామజిక వర్గాలకు సరైన న్యాయం, అభివృద్ధి, సంక్షేమం అందుతుంది అని, రాజ్యాంగం స క్రమంగా అమలు చేయగల మం చి ప్రభుత్వాలు ఏ ర్పాటు చేసుకునేవిధంగా ప్రజలు ఆలోచనచేయాలని, భవిష్యత్ లో అటువంటి ప్రభు త్వాలు ఖచ్చితంగా ఏ ర్పడతాయనే ఆశాభవాన్ని ఆ యన వ్యక్త పరిచారు పెద్ద మసీదు ముతావలి షేక్ కా జా. ముస్లిం ఉపాధ్యాయులు షేక్ పి. అల్లవుద్దీన్, షేక్ అ హమ్మద్, ఇంతియాజ్, షేక్ జాఫర్, షేక్ మహమ్మద్ ర ఫీ లకు సన్మానం చేశారు. ఈకార్యక్రమం లో రిటైర్డ్ కో ఆపరేటివ్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ శ్రీ కోట దేవదాసు నం ది గామ పెద్ద మసీద్ ముతావలి శ్రీ షేక్. ఖాజా పార్స్ ని యోజకవర్గం కన్వీనర్ శ్రీ ఎరగొర్ల రామారావు, దళి త నాయకులు జాన్ మత్తయ్య, పౌర సమాజ ఐక్య సేవా సమితినాయకులుశ్రీకురగంటి హనుమంతరావు, బహుజన విద్యార్ధి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమార్క పూడి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ-జనసేన కూటమి విజయానికి కృషి

**డా. చదలవాడ అరవింద బాబు, సయ్యద్ జీలని**

పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట నియోజకవర్గంలో విజయం కోసం టీడీపీ-జనసేన కూటమి పని చేస్తుందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ డా??చదలవాడ అరవింద బాబు అన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో ఇన్-ఛార్జ సయ్యద్ జీలనిని కలిశారు. ఈ సందర్భంగా డా. చదలవాడ, సయ్యద్ జీలని మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో టీడీపీ-జనసేన కమిటీ ఏర్పాటు చేసుకుని దిశ నిర్దేశం చేస్తున్నామన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ - జనసేన కూటమిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి విజయానికి ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఏక తాటి పైకి రావాలన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు షబ్బీర్, టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు కడియం కోడి సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ కొర్నేపాటి సంజీవరావు, చల్లగుండ్ల హరికృష్ణ పెండ్యాల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాబోధి కృష్ణమూర్తికి "కళామిత్ర " రాష్ట్ర స్థాయి పురస్కారం ప్రదానం

అనంతపురం ప్రజాపాలన ప్రతినిధి : నగరానికి చెందిన మహాబోధి సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా స్మారక కళాపరిషత్, జాతీయ కన్వినర్, దాసన్నగారి కృష్ణమూర్తికి ..'' కళామిత్ర తెలుగు లోగిలి' ఒంగోలు వారి 17వ వార్షికోత్సవం సందర్భంగా, "కళామిత్ర" రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారాన్ని నేడు, ఎన్టీఆర్ కళాక్షేత్రం, ఒంగోలులో ప్రముఖుల చేతులమీదుగా ప్రదానం చేశారు.




కళామిత్ర తెలుగు లోగిలి సంస్థవారు ప్రతీయేటా జరిపే ఈవేడుకల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సాహిత్యసేవా రంగాలలో పనిచేస్తున్న వారికి పురస్కారాలను అందజేస్తున్నారు. అలాగే సాహితీ కళా సేవా రంగాలలో మహాబోధి కృష్ణమూర్తి గత 3 దశాబ్దాలుగా విశేష సేవలందిస్తున్నారు ఇందులో భాగంగా 2023 సం..రానికి దాసన్నగారి కృష్ణమూర్తికి "కళామిత్ర " రాష్ట్రస్థాయి పురస్కారాన్ని సంస్థఅధ్యక్షులు డా. నూనె అంకమరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథి సినిగేయ రచయిత భువనచంద్ర, విశిష్ట అతిథి డా. జి.వి. పూర్ణచంద్ర, తేళ్లఅరుణ, అతిథుల చేతుల మీదుగా అందజేశారుసాహితీవేత్తగా కృష్ణమూర్తి అనేక రచనలుచేస్తూ మహాబోధి సంస్థద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. కళామిత్ర పురస్కారం స్వీకరించిన సందర్భంగా కృష్ణమూర్తి స్పందిస్తూ ఈ పురస్కారానికి, నన్ను ఎంపిక చేసిన కళామిత్ర మండలి అవార్డు కమిటీ చెర్మన్ శ్రీమతి తేళ్ల అరుణ గారికి, అధ్యక్షులు డా. నూనె అంకమరావు గారికి, సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణమూర్తి పురస్కారం అందుకున్న సందర్భంగా ప్రముఖ సాహితీ వేత్తలు, రచయితలు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, డా..పతికి రమేష్ నారాయణ, ఆచార్య జి. బాలసుబ్రమణ్యం, డా..పొట్లూరి హరికృష్ణ, జాషువా స్మారక కళా పరిషత్ ఫౌండర్ %ఁ% చైర్మన్, డా. పెద్దీటి యోహాను, డా. అయినాల మల్లేశ్వరరావు, డా. రంగిశెట్టిరమేష్, డా. గేయానంద్, డా..టి. రాజారామ్, బోసు, నాగలింగయ్య, తోటనాగరాజు, శంకర కుళ్లాయప్ప, షేక్ రియాజుద్దీన్, చంశాస్త్రి, మధురశ్రీ, అశ్వర్థరెడ్డి, ఎల్వి రమణ, దాసరి ఆదినారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.




## " పే బ్యాక్ టు సొసైటీ " కోసం చేద్దాం..

బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి: జీవితానికి క్రమ శిక్షణ ఊపిరి లాంటిది - మీరు నమ్మినా నమ్మకపోయినా ఇది నిజం . " పే బ్యాక్ టు సొసైటీ " కొరకు ...మీ సమయాన్ని కేటాయించి , మీ జ్ఞానాన్ని , ధనాన్ని ఖర్చు చేయడం , వలన మీకు కలిగే అనుభూతి - సంతృప్తి , ఆరోగ్యాన్ని , ఆయుస్సునూ , తద్వారా ప్రపంచాన్ని మీకు పరిచయం చేస్తుంది - ఎందరో మేధావులు మీకు పరిచయం అవుతారు . మనం మన కోసం మాత్రమే పనిచేస్తే... మన తోనే మరణిస్తాయి. మనం ఇతరులు కోసం పనిచేస్తే.. మనం మరణించిన .. మనుషుల్లో మనం బ్రతికే ఉంటాం . పే బ్యాక్ టు సొసైటీ కొరకు.. నిజాయితీగా క్రమ శిక్షణ కలిగి పనిచేద్దాం - ఏకం కండి అని జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావు. అన్నారు.

# ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష..

# ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి

గుడివాడ : ప్రపంచ ప్రజాస్వామ్య రాజ్యాంగాలను అధ్యయనం చేసి మేలు రకం ప్రజాస్వామిక వ్యవస్థను రూపొందించడంలో అంబేద్కర్ కృషీ అనన్య సామాన్యమైదనీ కృష్ణా జిల్లా ఆదిమాంధ్ర సంఘం అధ్యక్షుడు పొంగులేటి జయరాజ్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం స్థానిక గౌరీశంకరపురంలోని డా॥ బి. ఆర్. అంబేద్కర్ మెమోరియల్ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికీ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డు విల్సన్‌బాబు సభ్యులు మెండా కిరణ్‌కుమార్, బెజం సువర్ణరాజు, వెుండు జోజిబాబు, దోనే కోటిబాబు, ఎస్సీ నాయకులు కంచర్ల సుధకార్, దారం కరుణకార్, మరియ్యబాబు, కోదమల గంగాధరరావు, తదితరులు పాల్గోన్నారు.

టిడిపి అధ్వర్యంలో
స్థానిక టిడిపి కార్యాలయంలో రూరల్ మండల అధ్యక్షుడ వాసే మురళీ అధ్వర్యంలో అంబేద్కర్ చిత్రాపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఈ రోజున భారతదేశంలో ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని తెలిపారు, ప్రపంచ రాజ్యాంగాలలో భారతదేశ రాజ్యాంగం ఉన్నతమైనదని, ప్రతి ఒక్క భారతీయుడు గర్వించ దగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులవర్తి డెవిడ్, పోలాసి ఉమా, పిళ్ళా సాల్మన్, వేశపోగు సుందరయ్య, తేరా మార్కరాజు, తేన్నేరు విశ్వనాథ్, కొడాలి బాబు, తదితరులు పాల్గోన్నారు.

వైసిపి అధ్వర్యంలో
స్థానిక శరత్ దియెటర్‌లోని వైసీపీ కార్యలయంలో అంబేద్కర్ రచిన రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యమ్రంలో జిల్లా నాయకులు వెంపటి సైమన్, బెజం సుర్ణరాజు, మెండా కిరణ్‌కుమార్, మామిళ్ళ ఎలీషా, తూళ్ళురి ప్రశాంత్, రేమల్లి నీలాకాంత్(పసి), తదితరులు పాల్గోన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో
స్థానిక మున్సిపల్ కార్యాలయంలో డా॥ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని మున్సిపల్ కమిషనర్ వి. మురళీకృష్ణ అంబేద్కర్ చిత్రపటానికీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఇంజనీర్ వి. విజయదుర్గా, కార్యలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాలల పరిరక్షణ సమైఖ్య సంఘం అధ్వర్యంలో
స్థానిక నాగవరపాడు సెంటర్లో డా॥ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ బీసీసీ మాలల పరిరక్షణ సమైక్య సంఘం సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్ర గాబ్రియేల్ అధ్వ ర్యంలో పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు భూపతి నాగేశ్వరరావు, కోరం రాజు, సాయి, తదితరులు, పాల్గొన్నారు







జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

సోమవారం 27, నవంబరు 2023

# రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరాయా?

డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షుడుగా, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా 1946లో ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ఏర్పడిన రాజ్యాంగ సభ స్వతంత్ర భారతదేశ రాజ్యాంగ నిర్మాణ బాధ్యతలు చేపట్టింది. విస్తృత చర్చల అనంతరం నవంబరు 26, 1949న రాజ్యాంగసభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. ఈ రోజును భారత ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది. అయితే రాజ్యాంగం అమలులోకి వచ్చి జనవరి 26, 1950న భారత రిపబ్లిక్‌గా అవతరించింది. పేరుకి ప్రజలే పాలకులైనా వాస్తవం భిన్నంగా ఉన్నదని నేడు దేశంలో వచ్చిన అనేక మార్పులు సూచిస్తున్నాయి. వలస పాలన శృంఖలాలు త్రెంచి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపుకున్న దేశభక్తులు, మేధావుల సారథ్యంలో న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మూలసూత్రాలుగా రాజ్యాంగ రచనకు శ్రీకారం చుట్టారు. పౌరులందరికీ ప్రాథమిక హక్కులు, ప్రజలు ఎన్నుకున్న చట్టసభల ద్వారా శాసనవ్యవస్థ, చట్టబద్ధ పాలనకు కార్యనిర్వాహక వ్యవస్థ, రాజ్యాంగబద్ధ పాలన అమలు సమీక్షకు న్యాయవ్యవస్థ తద్వారా అధికార దుర్వినియోగానికి తావివ్వని జవాబుదారీతనం లక్ష్యాలుగా మన ప్రజాస్వామ్య సౌధ నిర్మాణం జరిగింది. స్వాతంత్ర్య అమృతోత్సవ వేళ, రాజ్యాంగం అమలులోకి వచ్చిన వజ్రోత్సవ వత్సరంలో అడిగిడుతున్న శుభవేళ మన ప్రజాస్వామ్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటూనే ముందుకు సాగుతున్నది. మన రాజ్యాంగం–రాజకీయాల పరస్పర ప్రభావం బేరీజు వేసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థలు ఎంత పటిష్ఠంగా ఉన్నాయో ఎంత లోపభూయిష్టంగా ఉన్నాయో మన పాలకులు, ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయంలో ఉన్నాము. అత్యధిక సంఖ్యాకులైన సామాన్య ప్రజానీకానికి ఇంకా కనీస హక్కులైన విద్య, వైద్యం, తన కాళ్ళపై తాను నిలబడగల ఆర్థిక స్వాతంత్ర్యం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. చట్టసభల సభ్యులు ప్రజలకు కాకుండా తమ పార్టీల నాయకులకు వ్యక్తిగతంగా విధేయత కలిగి ఉంటున్నారు. చర్చలు లేకుండానే దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే బిల్లులు పార్లమెంటు ఆమోదం పొందుతున్నాయి. ఓటు వేసి గెలిపించిన ప్రభుత్వాలు తమ ఆశలను అడియాశలు చేసినా ప్రత్యామ్నాయాన్ని ప్రజలు నెలకొల్పుకోలేకపోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రి రాజకీయ ఆకర్షణే ప్రాతిపదికగా ఉన్నప్పుడు సహజమైన స్థానిక నాయకత్వం ఆవిర్భవించలేకపోతోంది. ఇది ప్రజాస్వామ్య లక్షణం కాదు. రాజ్యాధికారం, పాలనా పగ్గాలు తమకు అందనే లేదని ఎన్నో వర్గాలలో అసహనం పెరుగుతోంది. వనరుల లభ్యత ఆధారంగా దేశంలో అన్ని ప్రాంతాల సమతుల్య అభివృద్ధిపై డిమాండ్స్ వస్తున్నాయి. రాజకీయం ధనికుల అడ్డాగా మారింది. అవినీతి వ్యతిరేక వ్యవస్థల నిష్పాక్షికతపై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రభుత్వ బ్యాంకులనుంచి కార్పొరేట్లుతీసుకున్న 10.72 లక్షల కోట్ల ఋణాన్ని కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఎకానమీ వెల్లడించింది. వీటిలో 85శాతం రుణాలు కార్పొరేట్ కంపెనీలు చెల్లించాల్సినవే. 2020–21లో బడా కార్పొరేట్స్ లాభం 5.5 లక్షల కోట్లు, 2021–22లో 9.3 లక్షల కోట్లతో సూపర్ రిచ్ వర్గం బలపడింది. భారతదేశ కుబేరులలోని ఒక్క శాతం ధనికుల జనాభా చేతిలో 42.5 శాతం, పది శాతం చేతిలో 74.3శాతం, తొంభై శాతం చేతిలో 25.7శాతం దేశ సంపద కేంద్రీకృతమైంది. ఏభై శాతం అత్యధిక జనాభా కేవలం 2.8 శాతం సంపద మాత్రమే కలిగి ఉన్నారు. ఈ ఆర్థిక అసమానతలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరును అద్దం పడుతున్నాయి. జనాభాకు సరిపడా ఉద్యోగ కల్పన జరగలేదు. సాంకేతిక నిపుణులు, విద్యాధికులు లక్షలాదిగా విదేశాలకు శాశ్వతంగా వలసలు పోతున్నారు. ఇదేనా మన స్వాతంత్ర్యోద్యమ లక్ష్యం. ఇదేనా రాజ్యాంగ పరమార్థం! అధికార దుర్వినియోగం అదుపు తప్పి అవినీతి చాపకింద నీరులా వ్యాప్తి చెందిందని దేశ ముఖ చిత్రం చెప్పకనే చెబుతోంది. 75 సంవత్సరాల రాజకీయ, పాలనానుభవాల నుంచి రాజ్యంగ లక్ష్యాలను నెరవేర్చుకుని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి. రెండవ రాజ్యాంగ సభ ఆవశ్యకతపై దేశమంతా విస్తృత చర్చ జరగాలి. రాజ్యాంగం, దేశంలో నేడు వచ్చిన అప్రజాస్వామిక పోకడలపై మేధావులు అధ్యయనం చేయాలి. కేవలం పెరిగిన జనాభా అంశం ఆధారంగా త్వరలో జరగనున్న డీలిమిటెషన్ (నియోజకవర్గాల పెంపు) ఉత్తరాది– దక్షిణాది అసమతౌల్యత దేశానికి పెద్ద సమస్యే కానున్నది. రబ్బర్ స్టాంపు పాత్ర నుంచి రాష్ట్రపతి, గవర్నర్ పాత్రలను పునర్ నిర్వచించాలి. అదే విధంగా జాతీయ సమైక్యతను కాపాడుకొనే విధంగా కేంద్ర రాష్ట్ర సంబంధాలు బలపడాలి. రాజ్యంగ వ్యవస్థల జవాబుదారీతనం కోసం మరికొన్ని శక్తివంతమైన మెకానిజంల సృష్టి అవసరం. రాజ్యాంగ చర్చా వేదిక ఆధ్వర్యంలో నేడు ఉదయం 10:30కు గుంటూరు, బ్రాడీపేటలోని బాలానందం కేంద్రం హాలులో జరిగే సభలో ప్రధానవక్తగా గుంటూరు జెకెసి న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.సుధాకర్ బాబు ప్రసంగిస్తారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# తెలంగాణ సమరంలో సంకేతాలు, సందేహాలు





2004 ఎన్నికలు విద్యుత్ ఉద్యమంలో వై.ఎస్. రాజశేఖరరెడ్డి వామపక్షాలతో కలసి పోరాడిన నేపథ్యం. అదే కేంద్రంలో యుపిఎ రావడానికి దోహదం చేసింది. ఈ వాస్తవాలను విస్మరించిన కాంగ్రెస్ ఒంటెత్తు పోకడ ఎలాంటి ఫలితాలకు దారితీసేది చూడవలసిందే. అలాగే తెలంగాణ సెంటిమెంటు, తమ సంక్షేమ పథకాలు, హైదరాబాద్ అభివృద్ధి, దిగుబడి పెరుగుదల వంటి వాటితో పాటు ప్రజలు సారు కారునే విశ్వసిస్తారన్న బిఆర్ఎస్ ఆఖరి ఆశలు ఫలిస్తాయా? బిజెపి పేరాశలను, పథకాలను ప్రజలు ఇప్పటికే విఫలం చేసినప్పటికీ ఎవరికీ మెజార్టీ రాని పరిస్థితే వస్తే ఏదో రూపంలో బిజెపి పట్టు బిగుస్తుందా అనేది కూడా ఫలితాలతో తేలాలి. ఇప్పటి వరకూ తెలుగు ప్రజలు అనిశ్చిత తీర్పులు ఇచ్చిన దాఖలాలు లేవు. మరి ఆ వరవడే 2023 లోనూ పునరావృతమవుతుందా ?

తెలంగాణతో సహా అయిదు రాష్ట్రాలలో పోలింగ్ ఈ నెలాఖరుతో ముగియనుంది. కొన్ని రాష్ట్రాలలో పోలింగ్ కూడా ముగిసిపోగా మిగిలిన చోట్ల ప్రచారం 28తో పూర్తయి నవంబరు 30న ఓటేయడానికి ప్రజలు సంసిద్ధులవుతున్నారు. ఈ రెండు రోజుల్లోనూ ప్రధానంగా తెలంగాణలో అన్ని పార్టీల అగ్రనాయకులూ పర్యటించనుండటంతో ప్రచారం తారాస్థాయికి చేరుతుంది. క్రమేణా రూపు మారుతున్న ప్రచార పద్ధతులూ, మీడియా సోషల్ మీడియా సాధనాలు, నాయకుల పర్యటనలూ అన్నీ హోరెత్తాయి. ప్రజల తీర్పు ఎలా వుంటుందనే దానిపై అనేక రకాల సర్వేలు వెలువడ్డాయి గానీ ఇవేవీ ప్రభంజనం వస్తుందని చెప్పలేదు. పాలక పార్టీ బిఆర్ఎస్ గెలుస్తుందని ఎక్కువ సర్వేలు చెప్పగా కాంగ్రెస్ తప్పక విజయం సాధిస్తుందని రెండు మూడు సర్వేలు చెప్పాయి. ఎన్నికల తేదీ దగ్గరైన కొద్దీ బిఆర్ఎస్ అనుకూల సర్వేలు జోరందుకున్నాయి. టీవీ చర్చలలోనూ, కార్యక్రమాలలోనూ మొత్తంపైన సర్వేలను తోసిపారేయడమే గాక ఇవన్నీ 'స్పాన్సర్డ్' అనే రీతిలో ఎదురుదాడి చేస్తున్నారు. కానీ పార్టీలుగా మాత్రం అనుకున్న వాళ్లను రంగంలోకి దింపి రోజుకు రోజు ప్రజాభిప్రాయాన్ని అంచనా వేసే ప్రయత్నాలు ఆపింది లేదు. బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ అనేదానిపై ఏకాభిప్రాయం వున్నా తేడా మాత్రం పెరిగిపోతున్న స్థితి. కాంగ్రెస్ ప్రభంజనం నెలకొందన్న కథనాలతో అతి విశ్వాసం పెంచుకున్న ఆ పార్టీ ఇప్పటికీ అంతే నమ్మకంతో వుందా అనేది సందేహమే. ప్రచార పరంగా బిఆర్ఎస్‌కు కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌లు ముగ్గురు మూడు కోణాలలో ప్రచారం చేస్తుంటే కాంగ్రెస్ ప్రచార భారం పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాత్రమే మోయవలసి వచ్చింది. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాత్రమే కొంత తోడు నిలిచారు. ముఖ్యమంత్రి ఎవరనే జాబితాలో ఈ ఇద్దరి పేర్లే ముందుండడం కూడా వాస్తవం. మిగిలిన జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వంటి వారెవరూ రాష్ట్ర వ్యాపితంగా పర్యటించడానికి సిద్ధం కాలేకపోయారు. వారి కుటుంబ సభ్యుల సీట్లలోనే దిగబడిపోయారు. నల్గొండ జిల్లా వంటి చోటికి రేవంత్ రావడాన్ని స్వాగతించింది కూడా లేదు. కెసిఆర్ సహా బిఆర్ఎస్ నాయకులు కూడా రేవంత్‌పైనే అస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ కర్ణాటక తరహా వాగ్దానాలతో ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తే బిఆర్ఎస్ ఉన్న పథకాల పెంపుతో పాటు కొన్ని కొత్త వాగ్దానాలు ప్రకటించింది. తెలంగాణ సాధన, అభివృద్ధి, మరీ ముఖ్యంగా హైదరాబాద్ నవీకరణ తమ వల్లనే జరిగిందని కాంగ్రెస్ వస్తే ఇదంతా కొట్టుకుపోతుందని బిఆర్ఎస్ ప్రధాన పల్లవిగా వుంది. 30 మందికి పైగా పాత ఎమ్మెల్యేలను మార్చాలని అనేక సూచనలు వచ్చినా కేవలం పది మందిని మాత్రమే కొత్తవాళ్లను తీసుకున్న కెసిఆర్ నిర్ణయం ప్రభావం ఎన్నికల తర్వాత గాని తెలియదు. కొత్తగా టికెట్టివ్వడానికి అవకాశం లేకున్నా బిఆర్ఎస్ పొన్నాల లక్ష్మయ్య, నాగం జనార్ధనరెడ్డి వంటి వారిని ఆఖరి క్షణంలో చేర్చుకుంది. విజయశాంతి వంటి వారి కాంగ్రెస్ ప్రవేశం కూడా అలాంటిదే. విధానపరమైన నిబద్ధత, రాజకీయ విలువలు లేకపోవడం వల్ల ఎన్నికల పోరాటం కాస్త పదవుల కోసం ఆరాటంగానే తయారైంది.

### క్రమేణా మారిన దృశ్యం

బిజెపి మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా జరిగే జాతీయ పోరాటంలో బిఆర్ఎస్ ఒక కీలక భాగస్వామి అవుతుందనే నమ్మకం మునుగోడు ఎన్నిక కలిగించింది. ఆ సమయంలోనే ఆపరేషన్ ఫాంహౌస్, లిక్కర్ స్కాం కేసు వంటివి రంగం మీదకు వచ్చాయి. బిజెపి నేతలు ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబంపైనా తీవ్ర స్థాయిలో దాడి చేశారు. రకరకాల కథనాల మధ్య ఈ వాతావరణం మారిపోయింది. కెసిఆర్‌తో సహా ఆ పార్టీ నేతలు ఇండియా, బిజెపిల మధ్య సమ దూరం సిద్ధాంతం తీసుకున్నారు. కాంగ్రెస్ మా ప్రధాన ప్రత్యర్థి గనక దానిపై కేంద్రీకరిస్తున్నామని చెప్పినా మోడీపై విమర్శ తగ్గించడం వాస్తవం. అయితే ఎన్నికల ప్రచారం చివరి దశలో మాత్రం దీన్ని కొంత సరిదిద్దుకుని తామెప్పుడూ లౌకిక పార్టీగానే వుంటామని కెసిఆర్, కెటిఆర్ ప్రత్యేకంగా ప్రకటించడం మొదలుపెట్టారు. చంద్రబాబు నాయుడు అరెస్టు తర్వాత ఆ మూలాలున్న వారి ఓట్ల ప్రభావం, కులపరమైన లెక్కలు నడిచినా ఆయనకు బెయిల్ రావడంతో అది తగ్గింది. ఉద్యోగాల భర్తీలో వెనకబాటే తమపై కొంత అసంతృప్తికి కారణమైందని బహిరంగంగానే వ్యాఖ్యానించిన కెటిఆర్ ఉద్యోగార్థులతో సహా వివిధ తరగతుల వారిని మోడీ తరహాలో ఇంటర్వ్యూలు చేసన్తూ దగ్గర చేసుకోవడానికి ప్రయత్నించారు. నిజానికి కెసిఆర్ గ్రామాలలో సభలు పెడుతుంటే కెటిఆర్ ఆ సభలతోపాటు నగర వాసులతో చానళ్ళు, సోషల్ మీడియా ద్వారా దగ్గరయ్యే ప్రయత్నం పెంచారు. మోడీ, అమిత్‌షాతో సహా బిజెపి నేతలు మాత్రం పాలక పార్టీపై దాడి కొనసాగించారు. మతతత్వ వ్యాఖ్యలు చేశారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ విద్వేషం రెచ్చగొట్టారు. కెసిఆర్‌ను అరెస్టు చేస్తామని బెదిరిస్తూనే వున్నారు. ఏమైనా వారి టార్గెట్ కాంగ్రెస్ అనేది స్పష్టం. హంగ్ వస్తుందని, అప్పుడు తాము బిఆర్ఎస్‌ను లోబర్చుకుని చక్రం తిప్పాలనీ ఆశపడుతున్నారు. వారి ఎత్తుగడలు ఏమైనా అసలు కాంగ్రెస్ శిబిరంలోనే ఐక్యత లేకపోవడం, అనేక మంది ముఖ్యమంత్రులు ముందుకు రావడం షరామామూలుగా సాగుతున్నది. మజ్లిస్ నేత ఒవైసీ బిఆర్ఎస్‌కే తమ మద్దతు వుంటుందని గట్టిగా ప్రకటించడమే గాక కాంగ్రెస్‌పై దాడి ఎక్కుపెట్టారు.

### పేలవంగా జనసేన విన్యాసాలు

ఎ.పి లో టిడిపి నేస్తమైన పవన్ కళ్యాణ్ జనసేన బిజెపితో కలసి ఎనిమిది స్థానాల్లో పోటీ చేస్తూ డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని, మోడీ మూడోసారి ప్రధాని కావాలని భక్తి చాటుకుంటున్నారు. అయితే ప్రచారం కూడా చేయకపోగా మొక్కుబడి పోటీతో జనసేన ఇక్కడ పలచనవడమే గాక ఎ.పి లోనూ నష్టపోతుందనే మాట అందరి నోటా వస్తోంది. రిజర్వేషన్ వర్గీకరణ పేరిట మందకృష్ణ మోడీని దళితోద్ధారకుడిలా కీర్తించడం కూడా విమర్శకు గురైంది. బిజెపి తెలుగు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలను తన చుట్టూ తిప్పుకోవడం కనిపిస్తుండగా కాంగ్రెస్ ఆ విధమైన వైఖరి తీసుకోవడంలో విఫలమైంది.

షర్మిల వైఎస్ఆర్‌టిపి, ప్రొఫెసర్ కోదండరామ్ టిజెఎస్‌లను కూడా పోటీకి దూరంగా వుంచింది. సిపిఐ కి ఒక్క స్థానం మాత్రం ఇచ్చి పొత్తు పెట్టుకుంది. బిఆర్ఎస్‌గా పేరు మార్చుకుని జాతీయ పాత్ర నిర్వహిస్తామని హడావుడి చేసిన కెసిఆర్ తెలంగాణలో గెలవడం కోసం ప్రాంతీయ పార్టీగా పరిమితం చేసుకోవడం గమనార్హం. కాంగ్రెస్‌ది కేవలం కల్పితమైన హైప్ మాత్రమేననీ తాము పూర్తి ఆధిక్యతతో గెలుస్తామని చెబుతున్న బిఆర్ఎస్ హంగ్ వస్తే బిజెపి మద్దతు తీసుకునేది లేదని మాత్రం చెప్పడం లేదు. మరో వంక కాంగ్రెస్‌లో కలిసిన మాజీ బిజెపి నేతలేమో తమ నాయకులు కెసిఆర్‌తో రాజీ పడినందుకే తాము బయిటకొచ్చామని ప్రకటిస్తున్నారు.

### సిపిఎం కీలక ప్రభావం

బిజెపిని ఓడించడానికి, బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడటానికి 19 స్థానాల్లో స్వంతంగా రంగంలోకి దిగిన సిపిఎం పోటీలు ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఫలితాలను కీలకంగా ప్రభావితం చేస్తాయి. మూడు శిబిరాల మధ్య స్వతంత్ర పాత్ర కాపాడుకుంటూ ఆత్మగౌరవం విధాన స్పష్టతతో ముందుకు పోవడం సిపిఐ పోటీ చేసే కొత్తగూడెంలో వారికే మద్దతునిస్తామని కూడా సిపిఎం చెప్పడం లౌకిక శక్తుల, వామపక్ష వాదుల మన్నన పొందుతున్నది. కాగా ఇదేదో బిఆర్ఎస్ కోసం చేస్తున్నట్టు వచ్చిన ఒక వర్గం మీడియా చేసిన ప్రచారాన్ని సిపిఎం గట్టిగానే ఖండించింది. ఈ పరిస్థితికి కారణమైన బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఆయా చోట్ల ఓట్ల చీలిక పర్యవసానాలకు మూల్యం చెల్లించవలసి వుంటుంది. బిఎస్‌పి కూడా రంగంలో వుంది. కొల్లాపూర్‌లో బర్రెలక్క పోటీ మరో ప్రత్యేకతగా వుంది. వీటన్నిటిపై ఓటర్లు ఎలా స్పందిస్తారో డిసెంబర్ మూడున కానీ తేలదు.

### ఒంటెత్తు పోకడల మూల్యం ?

కెసిఆర్ ప్రభుత్వంపై అనేక విమర్శలు, తప్పొప్పులు వున్నా ఆయనను గద్దె దించాలనీ, కాంగ్రెస్‌కు అవకాశమివ్వాలని ప్రజలు దృఢ నిర్ణయంతో వున్నారా అనేదానిపై రెండు రకాల వాదనలు కొనసాగుతూనే వున్నాయి. నిజానికి 1983లో ఎన్టీఆర్ టిడిపి స్థాపించిన తర్వాత ఇప్పటివరకూ ఉమ్మడిగా, విడిగా తొమ్మిది ఎన్నికలు జరిగితే అందులో మూడు సార్లు మాత్రమే కాంగ్రెస్ గెలిచింది. 2004 ఎన్నికలు విద్యుత్ ఉద్యమంలో వై.ఎస్. రాజశేఖరరెడ్డి వామపక్షాలతో కలసి పోరాడిన నేపథ్యం. అదే కేంద్రంలో యుపిఎ రావడానికి దోహదం చేసింది. ఈ వాస్తవాలను విస్మరించిన కాంగ్రెస్ ఒంటెత్తు పోకడ ఎలాంటి ఫలితాలకు దారితీసేది చూడవలసిందే. అలాగే తెలంగాణ సెంటిమెంటు, తమ సంక్షేమ పథకాలు, హైదరాబాద్ అభివృద్ధి, దిగుబడి పెరుగుదల వంటి వాటితో పాటు ప్రజలు సారు కారునే విశ్వసిస్తారన్న బిఆర్ఎస్ ఆఖరి ఆశలు ఫలిస్తాయా? బిజెపి పేరాశలను, పథకాలను ప్రజలు ఇప్పటికే విఫలం చేసినప్పటికీ ఎవరికీ మెజార్టీ రాని పరిస్థితే వస్తే ఏదో రూపంలో బిజెపి పట్టు బిగుస్తుందా అనేది కూడా ఫలితాలతో తేలాలి. ఇప్పటి వరకూ తెలుగు ప్రజలు అనిశ్చిత తీర్పులు ఇచ్చిన దాఖలాలు లేవు. మరి ఆ వరవడే 2023లోనూ పునరావృతమవుతుందా?

# రాజ్యాంగ రక్షణే దేశభక్తి..

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది 1947 ఆగస్ట్ 15న. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 1950 జనవరి 26న అని అందరికీ తెలుసు. అందుకే ఆ రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకుంటాము. అయితే రాజ్యాంగానికి ఆమోదముద్ర పడింది మాత్రం గణతంత్ర దినోత్సవానికి సరిగ్గా రెండు నెలల ముందు 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా... రాజ్యాంగ దినోత్సవం నిర్వహించలేదు. ఆ ఆనవాయితీ 2015లో మొదలైంది. ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. భారత రాజ్యాంగాన్ని చేతి రాతతోనే రాశారు. ప్రేమ్ బిహారీ నారాయణ్ రాయ్‌జాదా.. ఇటాలిక్ కాలిగ్రఫీ స్టైల్‌లో రాశారు. ప్రతి పేజీనీ కొందరు కళాకారులు అందంగా తీర్చిదిద్దారు. ఇంగ్లీష్, హిందీ భాషల్లో చేతిరాతతో రాశారు. భారతదేశ ప్రజలమైన మేము అనే ప్రవేశికతో మొదలయ్యే మన రాజ్యాంగం.. అమల్లోకి వచ్చినప్పుడు 395 అధికరణలు, 8 షెడ్యూళ్లు, 22 భాగాలుగా ఉంది. ప్రస్తుతం భారత రాజ్యాంగం 25 భాగాలు, 12 షెడ్యూళ్లలో 448 ఆర్టికల్స్‌ను కలిగి ఉంది. రాజ్యాంగ మూల ప్రతులను ఢిల్లీలో ఉన్న పార్లమెంటు భవనంలోని గ్రంథాలయంలో ఉన్నాయి. వీటిని హీలియం వాయువు నింపిన పెట్టెలో భద్రపరిచారు. ప్రపంచంలో ప్రస్తుతమున్న అతి చిన్న రాజ్యాంగం అమెరికా రాజ్యాంగం. అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం. భారత రాజ్యాంగాన్ని దేవేంద్రుని ఐరావతంతో హెచ్‌వీ కామత్ పోల్చాడు. భారత రాజ్యాంగం అందమైన అతుకుల బొంత అని గ్రాన్ విల్లే ఆస్టిన్ వ్యాఖ్యానించాడు. భారతదేశంలోని అన్ని వర్గాల ప్రయోజనాలను రాజ్యాంగంలో పొందుపర్చడంవల్ల భారత రాజ్యాంగం సువిశాల రాజ్యాంగంగా ఆవిర్భవించిందని ఐవర్ జెన్నింగ్ అన్నాడు. భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా సుదీర్ఘమైన, సువిస్తారమైన రాజ్యాంగం అని కూడా ఆయన వివరించాడు.



# భారత హక్కుల పిత అంబేద్కర్: బీటీఏ




బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి : భారత హక్కుల పిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర ,కడప ,అన్నమయ్య జిల్లా ల అధ్యక్షులు జ్యోతి బాబు,రాయచోటి రవిశంకర్ లు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బద్వేలు లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారుభారత స్వాతంత్ర ఉద్యమం అంబేద్కర్ గారి రాజ్యాంగ రచనతో పరిపూర్ణమయిందని వారన్నారు.రాజ్యాంగ రచనకు ఉద్దేశించిన డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులు వివిధ కారణాలతో రాజ్యాంగ రచనలో పాల్గొనలేక పోయారని అంబేద్కర్ గారొక్కరే రాత్రింబవళ్ళు శ్రమించి సర్వజనామోద రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి, భిన్న సంస్కృతీ సంప్రదాయాలు ఆచార వ్యవహారాలున్న ఉపఖండానికి రాజ్యాంగాన్నందించిన మహానేత అంబేద్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర నాయకులు అబ్దుల్ రజాక్,అన్నమయ్య జిల్లా సంయుక్త మరియు సహాయ కార్యదర్శులు ,చిన్న చెంద్రాయుడు, రవిశంకర్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత: ఎంపీపీ వీరనారాయణరెడ్డి



బ్రహ్మంగారిమఠం ప్రజాపాలన ప్రతినిధి:భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆమోదించుకొని 74 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బ్రహ్మంగారిమఠం పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ వీరనారాయణరెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, 2015 వ సంవత్సరం నుండి నవంబర్ 26 న భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని భారత దేశంలో ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతత్వం, మరియు ఓటు హక్కు, రాజ్యాంగంలో కల్పించడం వల్ల అందరికీ ఓటు హక్కు ఉందని, అదే విధంగా భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు అందుతున్నాయి అంటే కేవలం రాజ్యాంగం వల్లే అని అందుకే భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తి గా తీసుకొని విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో జోగయ్య, థామస్, ఓబులేష్, పీటర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## యనమదుర్రు డ్రైనుపై వంతెనలకు శాశ్వత పరిష్కారం



భీమవరం, నవంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :దీర్ఘకాలిక సమస్యగా ఉన్న తీరప్రాంత గ్రామాల సమస్యకు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చెక్ పెట్టారు. యనమదుర్రు డ్రైనుపై నిరుపయోగంగా ఉన్న వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి తాజాగా డిజైన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. ఇప్పటికే వీటి నిర్మాణానికి 36 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. 2004 నుండి 2009 వరకు మొదటిసారి ఎమ్మెల్యేగా పనిచేసిన గ్రంధి శ్రీనివాస్ ఆనాడు తీరప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని డెల్టా ఆధునీకరణలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యనమదుర్రు డ్రైనుపై స్థానిక చేపల మార్కెట్ వద్ద, గొల్లవానితిప్ప, తోకతిప్ప వద్ద మూడు వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టారు. అనంతరం రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన పులపర్తి రామాంజనేయులు ఈ వంతెనలకు సంబంధించి అప్రోచ్ రోడ్లను నిర్మించలేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఈనేపథ్యంలో 2019 లో రెండవసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన గ్రంధి శ్రీనివాస్ ఈ వంతెనలకు అప్రోచ్ రోడ్లను నిర్మించడానికి నడుం బిగించారు. దీని నిమిత్తం మొదట్లో రూ .15 కోట్ల 30 లక్షల నిధులు మంజూరు కాగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అప్పటి డిజైన్లను పరిశీలించి శాశ్వత ప్రాతిపదికన వీటి నిర్మాణం జరగాలనే తలంపుతో డిజైన్లను మార్పించి కొత్త డిజైన్లతో అప్రోచ్ రోడ్లను నిర్మించాలని భావించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడం జరిగింది. ప్రభుత్వం మరోసారి డిజైన్లను తయారుచేసి కొత్త డిజైన్లతో అప్రోచ్ రోడ్లను నిర్మించడానికి రూ. 36 కోట్ల నిధులు ఖర్చవుతాయని ప్రతిపాదించగా వెంటనే గ్రంధి శ్రీనివాస్ ఈ నిధులను మంజూరు చేయించారు. త్వరలోనే ఈ పనులకు ప్రభుత్వం టెండర్లు పిలవనుంది. తీరప్రాంత గ్రామాలను కలుపుతూ ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా ఈ వంతెనలకు అప్రోచ్ రోడ్లను నిర్మించేందుకు కృషి చేసిన గ్రంధి శ్రీనివాసుకు ఈ సందర్భంగా తీర ప్రాంత గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆనాడు ఈ వంతెనలను మంజూరు చేయించిన గ్రంధి శ్రీనివాస్ తిరిగి నేడు ఈ వంతెనల పనులు కూడా ఆయన చేతుల మీదే పూర్తికానుండటం విశేషం.

## రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వాలు అమలు చేయాలి



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి. నవంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి. ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సమర్థవంతంగా అమలు చేయాలని లిజై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి డిమాండ్ చేశారు. ఆదివారం భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్భంగా లిపల్నాడు జిల్లాలి లిసత్తెనపల్లిలి 8 వ వార్డు లో లిఅంబేద్కర్ విగ్రహంలి వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దేశ జనాభాలో 80 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు నేటి సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల సాధన కోసం పోరాటాలు చేయటం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ హక్కులు కోసం లిజై భీమ్ రావు భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ మేములి పోరాడుతున్నామని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో లినన్ను, మా పార్టీ అభ్యర్థులనులి గెలిపించాల్సిన బాధ్యత బహుజన వర్గాలపై ఉందని స్పష్టం చేశారు. రాయితీలు కావాలో రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో లిపార్టీ మండల అధ్యక్షుడు మాంతగి సుధాకర్ రావు, దావులూరి కోటేశ్వరరావు, కొరబండి ఆంథోని, గుజ్జర్లపూడి సుందర్రావు, తాళ్లూరి అమర్నాథ్, మహంకాళి వెంకట్రావ్, జడ కమల్ కుమార్, కొరబండి క్రాంతి కుమార్లి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు జ్యోతుల రామస్వామి పదివేలరూాల సహాయం



గోకవరం ప్రజా పాలన 26. :గోకవరం మండలంలోని కృష్ణుని పాలెం గ్రామానికి చెందిన కండేవల్లి వెంకటేశ్వరరావు ఇల్లు అగ్నిప్రమాదంలోపూర్తిగాదగ్ధమైంది. ఈప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన వెంకటేశ్వరరావును వైకాపా సీనియర్ నాయకుడు జ్యోతులరామస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదివేల రూ. లు నగదు,బియ్యం బస్తాను,కూరగాయలను, దుస్తులను, వంట సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దాసరి శ్రీరంగ రమేష్,ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, వైకాపా నాయకులు కర్రి సూరారెడ్డి, కృష్ణునిపాలెం సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు,టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, బుజ్జి రాజు,మచ్చ మోహన్, అంబటి ప్రసన్న, మడతల రమేష్,రౌతు జోగి ఈశ్వ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై కొత్త చంద్రబాబును చూస్తారు: బుద్ధా వెంకన్న



నరసాపురం, నవంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : 2019 వరకు చూసిన చంద్రబాబు వేరని ఇకపై 2024 నుండి కొత్త చంద్రబాబు నాయుడును చూస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బుద్ధా వెంకన్న అన్నారు. స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నరసాపురం నియోజకవర్గ తెదేపా, జనసేన పార్టీల ఇన్చార్జీలు పొత్తూరి రామరాజు, బొమ్మిడి నాయకర్ లతో కలిసి బుద్ధా వెంకన్న పాల్గొని మాట్లాడుతూ తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 27వ తేదీ సోమవారం నుండి అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నుండి పునః ప్రారంభం కానున్నదని తెదేపా శ్రేణులు ప్రతి ఒక్కరూ ఈ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నారా లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్రను తేలికగా తీసుకున్న వైసీపీ నేతలు పాదయాత్రకు వచ్చిన ప్రభంజనాన్ని చూసి వణుకు పుట్టి ఏవిధంగానైనా పాదయాత్రను ఆపాలనే కుయుక్తితో చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని విమర్శించారు. తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాలు సేకరించిన జగన్ లాంటి దుర్మార్గుడు కాదు కాబట్టి లోకేష్ తన తండ్రికి బాసటగా నిలిచేందుకు తన పాదయాత్రను ఆపారని ఆయన పాదయాత్ర కొనసాగిస్తే పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో రాష్ట్రంలో ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తాను జైలులో ఉన్న సమయంలో తల్లిని, చెల్లిని పాదయాత్రలు చేయించి అధికారంలోకి వచ్చిన జగన్ అధికారం చేపట్టాక వారిని మెడబట్టి బయటికి గెంటారని అసలు ఆనాడు చంద్రబాబు నాయుడు తలుచుకుంటే జగన్ పాదయాత్ర చేసేవాడా అని ఆయన ప్రశ్నించారు. నారా లోకేష్ పాదయాత్రకు పోటీగా జగన్ ఖాళీగా ఉన్న తన మంత్రులతో సామాజిక బస్సు యాత్ర నిర్వహిస్తున్నారని అది బస్సు యాత్ర కాదు బేవర్స్ యాత్ర అని ఆయన విమర్శించారు. బస్సులో నాయకులు ఫుల్లు, సభలలో ప్రజలు నిల్లు అని ఆయన ఎద్దేవా చేశారు. జనసేన పార్టీతో పొత్తులో భాగంగా సీట్ల విషయంలో ఇరు పార్టీల నాయకులు పరస్పర అవగాహన తో పోటీ చేస్తామని ఈ విషయంలో తమ పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయమే తమకు శిరోధార్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, వాతాడి ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, జనసేన పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, జోగి పండు, సంధి నరసింహారావు, పెంద్ర శ్రీనివాస్, సంకు భాస్కర నాయుడు, మావూరి ఆనంద్ కుమార్, మల్లాడి మూర్తి, బర్రె మురళి, కాగిత వెంకటేశ్వరరావు, గుడాల సునీత, బోరా చిన్నాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ పై పేర్ని నాని విమర్శలు అర్థరహితం





నరసాపురం, నవంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్రంలో బీసీ వర్గాలకు ముఖ్యంగా మత్స్యకారులకు ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ అండగా నిలుస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అభినందనీయుడని విశాఖ ఫిషింగ్ హార్బర్లో జరిగిన అగ్నిప్రమాదంలో బోట్లు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు పవన్ కళ్యాణ్ అండగా నిలిచి ఒక్కొక్కరికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పలువురు జనసేన పార్టీ బీసీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నాయకులు వాతాడి కనక రాజు, మైల వసంతరావు, తిరుమాని సీతామహాలక్ష్మి తదితరులు మాట్లాడుతూ విశాఖ ఫిషింగ్ హార్బర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో బోట్లు దగ్ధమై జీవనోపాధి మత్స్యకారులకు తక్షణ సహాయంగా పవన్ కళ్యాణ్ 50 వేల రూపాయను అందజేయడాన్ని వైసీపీ నేత పేర్ని నాని విమర్శించడాన్ని వారు ఖండించారు. పవన్ కళ్యాణ్ తన కష్టార్జితాన్ని మత్స్యకారులకు సహాయంగా అందించారని వైసీపీ నాయకుల్లా దోచుకుని దాచుకున్న సొమ్ము కాదని వారు విమర్శించారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్ మత్స్యకారులకు బీసీలకు అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక వాటిని గాలికి వదిలారని అన్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు లక్షల విలువ చేసే వలలు, కుటుంబానికి 50వేల రూపాయల చొప్పున సహాయం అందించేవారని ప్రస్తుత వైసిపి ప్రభుత్వం వాటిని పక్కన పెట్టి మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేసిందని వారు మండిపడ్డారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మత్స్యకారులకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి రాష్ట్ర మత్స్యకార వికాస విభాగాన్ని ఏర్పాటు చేసి దానికి బొమ్మిడి నాయకర్ ను చైర్మనుగా నియమించి మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని రానున్న ఎన్నికలలో మత్స్యకార, బీసీ వర్గాలు ఆయనకు నిలుస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మైల వసంతరావు, బొమ్మిడి కృష్ణమూర్తి, వాతాడి రమేష్, బలగం రాజు, తిరుమాని సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



















## ఘనంగా 74 వ భారత రాజ్యాంగ దినోత్సవం



గోకవరం ప్రజా పాలన నవంబర్ 26: మండల కేంద్రమైన గోకవరం మెయిన్ రోడ్ గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గునిపే భరత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భరత్ మాట్లాడుతూ రెండు దశాబ్దాల పాటు బ్రిటిష్ వారి కబంధహస్తాల్లో నలిగిపోయిన భారతదేశం కొరకు ఎందరో మహానుభావుల స్వతంత్ర సమరయోధుల పోరాట ఫలితంగా మనకి స్వతంత్రం రావడం జరిగినది. తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల పద్దెనిమిది రోజులు ప్రపంచ దేశాలు తిరిగి అతిపెద్ద ప్రజాస్వామ్యం అయిన భారతదేశానికి రాజ్యాంగాన్ని లిఖితపూర్వకంగా రాజ్యాంగాన్ని దేశానికి అంకితం చేశారు. నేడు ఆ భారత రాజ్యాంగమే భారతదేశానికి దిక్సూచిగా నిలబడింది. అందుకుగాను 2015 సంవత్సరములో నవంబర్ 26వ తేదీని "భారత రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించడం జరిగినది. నాటి నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవం ను యావత్ భారత్ ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకోవడం జరుపుకుంటున్నారని అన్నారు. దురదృష్టవసస్తు కొందరు మతోన్మాదులు అంబేద్కర్ పేరు ఆయన రాసిన రాజ్యాంగాన్ని పాఠశాలలో గాని ప్రభుత్వ కార్యాలయంలో గాని బహిరంగ సభలో కానీ ఉచ్చరించకుండా అంబేద్కర్ గారికి అవమానం జరిగేలా ఆయన పేరు ఎక్కడ కూడా ప్రస్తావించకపోవడం దురదృష్టకరమని, ఇలాంటి మతోన్మాదులు ఉంటే భవిష్యత్తులో రాజ్యాంగాన్ని కూడా తగలబడతారని ,ఈ భూమి ఉన్నంతకాలం అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రకారం నడవక తప్పదని గునిపే భరత్ అన్నారు.ఈ కార్యక్రమంలో జక్కల బాపిరాజు, మెల్లిమె నరసింహులు గునిపే భీమరాజు. జక్కల చిన్ని. నల్లి బుజ్జి. రాపాక వీరబాబు. దళిత నాయకులు. దళిత యూత్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడమే నిజమైన దేశభక్తి




బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య అన్నారు ఆదివారం నాడు భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ంతర్వాత పట్టణంలోని రత్నం పాఠశాల యందు జరిగిన సమావేశమైన మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికలోని అన్ని ఆర్టికల్స్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాయబడి ఉందని వాటి ద్వారా బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారి దిశగా పయనించాలని ఉన్నారు అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును బడుగుల సద్వినియోగం చేసుకొని పాలకులు కావాలని ఓటును అమ్ముకొని బానిసలు కాకూడదని అన్నారు 75 సంవత్సరాలు స్వాతంత్ర దాటుతున్న నేటికీ అంటరానితనం పోలేదని అంబేద్కర్ కలలు కన్నా రాజ్యం రావాలంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలంతా ఏకం కావాలని ఆయన అన్నారు రాజ్యాంగ పీఠిక లోని ప్రతి ఆర్టికల్స్ ప్రతి ఒక్కరు చదివి అర్థం చేసుకోవాలని వాటి ద్వారా లబ్ధి పొందే విధంగా పయనించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది టీవీ ప్రసాద్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటసుబ్బయ్య సహజ కవి వర్మ దళిత నాయకులు ప్రసాద్ సిపిఐ నాయకులు ఇమ్మానియేల్ జన విజ్ఞాన వేదిక నాయకులు చింతం రెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో ఈ సమావేశంలో రత్నం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం అధ్యక్షతన జరిగింది

# పలనాటి ఉత్సవాలకు శ్రీకారం

## పోతురాజుకు పాడిగం కట్టిన పీఠాధిపతి పిడుగు. తరుణ్ చెన్నకేశవ అయ్యగారు



కారంపూడి, నవంబర్26 ప్రజాపాలన ప్రతినిధి :కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పల్నాటి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యగారు వంశపార్యంపరంగా వస్తున్నా ఆచారంలో భాగంగా ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి నాడు వీరాచారవంతులతో కలిసి వీర్ల దేవాలయంలోని పోతురాజు స్వామి వారికి 101 కోళ్లతో పాడిగాం కట్టి వీరులను పిఠాదిపతి మరియు ఆచారవంతులు స్మరించుకుంటూ ఆదివారం ఎంతో ఘనంగా ఈ కార్యక్రమం జరిగింది. కార్తీక పౌర్ణమి నుండి పలనాటి ఉత్సవాలకు శ్రీకారం చుట్టి కార్తీక అమావాస్య రోజున కారంపూడి వీర్లదేవాలయం లో ఉత్సవాలను ప్రారంభిస్తారు ఈ ఉత్సవాలు 5 రోజుల పాటు జరుగుతాయి మొదిటిరోజు రచగావు, రాయబారం, మందపోరు, కోడిపోరు, కల్లిపాడు పేర్లతో ఈ ఉత్సవాలను ఎంతో ఘనంగా చేపడతారు అలనాడు పలనాటి యుద్ధ సమయంలో యుద్దానికి నండి పలికిన కార్తీక పౌర్ణమి గా చరిత్ర చెపుతుంది కార్తీక అమావాస్య రోజునే పలనాడులోని కారంపూడి వీరాచారా ఉత్సవాలు ఎందుకు ప్రారంభిస్తారు అంటే పల్నాటి యుద్ధం కార్తీక అమావాస్య నుండి 5 రోజుల పాటు జరిగింది అని చరిత్ర చెపుతుంది అందుకే వీరులను స్మరించుకుంటూ చేసే ఉత్సవాలు భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ లో గల గుంటూరు జిల్లా కారంపూడి లో ఈ ఉత్సవాలు జరుగుతాయి మచర్ల, గురజాల రాజ్యాలలో మాచర్ల రాజ్యానికి మంత్రిగా బ్రహ్మనాయుడు, గురజాల రాజ్యానికి మంత్రిగా నాయకురాలు నాగమ్మలు వ్యవరించారని చరిత్ర చెపుతుంది రెండు రాజ్యాలలో దాయాదుల మధ్య పోరే ఈ పలనాటి యుద్ధం ఒక విధంగా చెప్పాలి అంతే మహాభారతన్ని తలపించేదే పలనాటి యుద్ధంగా చెప్పవచ్చు ఈ యుద్ధం పౌరుషాల పురిటిగడ్డ పల్నాటి సీమ కారంపూడి లో నాగులేరు వద్దున కురుక్షేత్రం జరిగింది అని ఈ పలనాటి చరిత్ర ను ఆంధ్ర కురుక్షేత్రంగా ప్రసిద్ధి కెక్కిన పలనాటి యుద్ధం తెలుగు చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం ఈ ప్రాంతంలో పల్లవులు నివసించేవారు అందువలనే ఒకప్పటి పలవనాడు ని నేడు పలనాడు గా పిలువబడుతుంది పోతురాజు కు పాడిగాం కట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ముందుగా ఆచారవంతులు వీరుల కొణతాలతో వీర్ల దేవాలయం వద్ద నుండి ఆచారవంతులు గ్రామంలో గ్రామఉత్సవం జరిపారు ఈ సందర్భంగా నరసింహస్వామి ని కూడా గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తూ మొదటగా చెన్నకేశవ దేవాలయానికి వెళ్లి పూజలు నిర్వహించి అక్కడినుండి గ్రామ దేవత అయినా అంకాలమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని వేళతాళాలతో పీఠాధిపతి నివాసానికి చేరుకొని అక్కడ నుండి అయ్యగారిని వెంట పెట్టుకొని వీరుల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణం కార్తీక దీపాలతో అలంకరణగా మారింది అనంతరం ఆచార వంతులు పూజారులు అయ్యావారితో కలిసి పోతురాజు కు పాడిగాం కట్టారు ఈ కార్యక్రమం అర్ధరాత్రి అయినప్పటికీ ఎంతో ఘనంగా జరిగింది. ఇదిఇలా ఉండగా కార్తీక పౌర్ణమి నుండి మొదలై కార్తీక అమావాస్య రోజు గుంటూరు జిల్లా కారంపూడి వీరాచారా ఉత్సవాలు ప్రారంభమవుతాయి అని పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆచారవంతులు, గుడి పూజారులు, పీఠాధిపతి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ ఖర్చులతో ఏర్పాటు చేయాలి

**జై భీమ్ రావ్ భారత్ పార్టీ, మాల మహానాడు, జన జాగృతి మహిళా మండలి, ఎంఐఎం తదితర సంఘాల డిమాండ్**



పల్నాటి జిల్లా. నరసరావుపేట . నవంబర్ 26 (ప్రజా పాలన ప్రతినిధి.): నూతన ప్రతి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ ఖర్చులతో ఏర్పాటు చేయాలి.. జై భీమ్ రావ్ భారత్ పార్టీ, మాల మహానాడు, జన జాగృతి మహిళా మండలి, ఎంఐఎం తదితర సంఘాల డిమాండ్ చేశారు. ఆదివారం పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలో ఈ దేశానికి రాజ్యాంగం రాసి ఆ రాజ్యాంగం ఆమోదించి నేటికి 73 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు జై భీమ్ రావ్ భారత్ పార్టీ, మాల మహానాడు సంయుక్త ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం బాపనయ్య నగర్ 12వ వార్డు మరియు పల్నాడు రోడ్డులో గల అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం జై భీమ్ రావ్ భారత్ పార్టీ పల్నాడు గుంటూరు జిల్లాల సమన్వయకర్త నరసరావుపేట అసెంబ్లీ ఇంచార్జ్ డా గోదా జాన్ పాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన ఆనంతరం ఈ దేశానికి రాజ్యాంగం రాయాలని ఆనాటి కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ పరిషత్ కమిటీ వేసి ఆ కమిటీ బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన డా అంబేద్కర్ సారథ్యం లో మొదలు పెట్టగా ఆయన ఎన్నో వ్యయ ప్రయాసలు కూడ్చి ఈ దేశానికి అత్యున్నతమైన,గౌరవ ప్రదమైన బిన్నత్వం లో ఏకత్వం కలిగి ప్రపంచ దేశాలు గర్వించతగ్గ అతి పెద్ద రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాల వ్యవధిలో ఈ దేశ నాయకులకు అందచేసిన రోజు ఈరోజు 1949 నవంబర్ 26,అటువంటి ఈ రాజ్యాంగాన్ని ఈ దేశ పాలకులు సరైన మార్గం లో అమలు చేయకుండా మనుధర్మాన్ని ఆవలంబిస్తూ మతాలు,కులాల పేరిట దాడులు,హత్యలు ఆత్యాచారాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారు నేటికీ ఈ దేశంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాలు పెడుతూ ఆయన ఆశయాలను ఆయన రాసిన రాజ్యాంగాలను పూర్తిస్థాయిలో తుంగలో తొక్కుతూ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ ప్రతిష్టను ఓటు బ్యాంకులో పెంచుకోవడానికి మాత్రమే పనిచేస్తున్నారు తప్ప ఈ దేశంలో యువత మరియు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయడం లేదని నిజంగా రాజ్యాంగాన్ని గౌరవించే పాలకులు నైతికంగా ప్రతి పౌరుడు అభివృద్ధికి దోహదపడే విధంగా పరిపాలన ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఖర్చులతో 25 అడుగుల అంబేద్కర్ గారి విగ్రహాలను ఏర్పరుస్తూ ప్రతి జిల్లా కేంద్రంలో యువత నైపుణ్యతకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని డా గోదా జాన్ పాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు పల్నాడు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గోదా బాల, భూమి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, నరసరావుపేట నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షులు ఉస్తెల జయరావు, జన జాగృతి మహిళా మండలి పిడతల రమాదేవి,నరసరావుపేట మండల అధ్యక్షులు ముచ్చు బ్రహ్మం, పట్టణ సెక్రటరీ మెడబలిమి సాంబశివ, ఎంఐఎం నాయకులు దరియా, రొంపిచర్ల మండలం యూత్ అధ్యక్షుడు బూదాటి సంసోను, జొన్నలగడ్డ వెంకటరావు, నియోజకవర్గ సెక్రటరి జక్కుల జాన్ ప్రకాష్ ,సంద్రా వెంకట్,చింతల ఆదినారాయణ, జంగా జోజయ్య, దాసరి శ్రీను,కుంభా బ్రహ్మం, తాతపూడి మల్లయ్య, గేర పాటి మోహనరావు, కోపూరి సురేష్ ,యే పూరి ప్రభాకర్, గోదా నీలం బ్రం,దావులూరి ప్రదీప్, కాళ్లగడ్డ బబ్లూ,జంగా ఉదయ్, పాల్గొన్నారు...

## వైకాపా ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగం దినోత్సవం...



గోకవరం ప్రజా పాలన నవంబర్ 26: మండల కేంద్రంలో గోకవరంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని రాష్ట్ర వైకాపా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వరసాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఠాణా సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అరవపేటలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల సమర్పించారు. వరసాల ప్రసాద్ మాట్లాడుతూ "రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో లిఖించబడిన రాజ్యాంగం 1949 నవంబరు 26 న ఆమోదింపబడింది.దళిత,గిరిజన, వెనుకబడిన తరగతులు,బడుగు, బలహీన,నిమ్నజాతి,పేద వర్గాలవారికి రాజ్యాంగం పునర్జన్మ ఇచ్చిందని,అట్టడుగువర్గాలవారు రాజకీయంగా,సామాజికంగా హక్కులు సంపాదించుకుని ఉన్నతంగా ఎదగడానికి రాజ్యాంగమే కారణమని.అలాంటి రాజ్యాంగం తయారు చేయడానికి డా.బి.ఆర్.అంబేద్కర్ పడిన కష్టాన్ని,ఆయన మహెూన్నత సంకల్పాన్ని మానవీయతని ప్రజలందరూ గౌరవించుకుని బాధ్యతగా మెలగాలని అన్నారు..కార్యక్రమంలో ,ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు సీనియర్ వైకాపా నాయకులు కర్రి సూరారెడ్డి.దళిత నాయకులు మచ్చా మోహన్,గోలి చిన్ని. టౌన్ ఎస్సీ సెల్ కన్వీనర్ మందపాటి సతీష్ కుమార్ ,మచ్చా నాగేశ్వరరావు,గాడా రాంబాబు,మందపాటి మణిరత్నం , ఉల్లి బాపరాజు గోకా నాగేశ్వరరావు, మగాపు అచ్యుత్ ప్రసాద్,రూపం రాజీవ్, ఇజ్జిన కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం దినోత్సవం




పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి : కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు ఉన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగంలో పేదలందరికీ ఉచిత విద్యం వైద్యం న్యాయం అందించాలని కోరుకున్నారు వారి ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేసి పేదలకు సహాయం చేయవలసిందిగా కోరుకుంటూ నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల మండల జడ్పిటిసి ముత్యాల. ప్రసాద్.. అఖిల భారత మానవ హక్కుల సంఘం సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు. పోరుమామిళ్ల టౌన్ బీట్ ఆఫీసర్ ఫారెస్ట్ పీ కరుణాకర్. అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఉపాధ్యక్షులు ములపాటి ప్రకాశం. వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు ఎన్ వీరయ్య. మరియు తిరువీధి జయరాములు టీచరరాజేష్ అంజి ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎల్ మల్లికార్జున తిరువీధి జయరాములు సిద్దయ్య టీచర్ మరియు దళిత నాయకులు పాల్గొనడం జరిగిందిపాల్గొనడం జరిగినది

## రాజ్యాంగ స్ఫూర్తితోనే జగనన్న పాలన: ఒమ్మి రఘురామ్

**వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం**



రామచంద్రాపురం, ప్రజాపాలన ప్రతినిధి: రాజ్యాంగం అమలులోకి వచ్చి ఇన్ని సంవత్సరాలు అయిన రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం నియోజకవర్గ పరిశీలకులు, జె సి యస్ కాకినాడ జిల్లా కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ఈరోజు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రఘురామ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.ముందుగా జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో అంబేద్కర్ ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పించారు, తదుపరి జగ్గంపేట అంబేద్కర్ నగర్ లోను, గోకవరం రోడ్డులోను,సంజీవి నగర్ లోను అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి ప్రసంగించారు,రఘురామ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని ఆరోజును రాజ్యాంగ దినోత్సవంగా మరియు జాతీయ న్యాయ దినోత్సవం గాను,1950 జనవరి 26న అమలులో నికి వచ్చిందని ఆరోజును రిపబ్లిక్ డే గా జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరగాలని రాజ్యాంగ నిర్మాణం చేశారని, జగన్ గారు ఆ స్ఫూర్తితోనే పాలన చేస్తూ పేదల ను ఆర్థికంగా ఆదుకుంటూ ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు ప్రయత్నిస్తున్నారని, పేదల పిల్లలు ఉన్నత చదువులు అందిస్తూ వారి కళ్ళ మీద వారు నిలబడేలా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ, నాడు-నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేసి పిల్లల ఉజ్వల భవిష్యత్ కు పాటు పడుతున్నారన్నారు. బిసి,యస్ సి,యస్ టి, మైనారిటీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ, రాజ్యసభ సభ్యులు గారు, శాసన మండలి సభ్యులు గారు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. వివిధ కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి చైర్మన్ లు గాను, డైరెక్టర్లు గాను రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు, చట్ట సభల్లో బిసి,యస్ సి,ఎస్టీ, మైనారిటీలకు రాజ్యాధికారం కల్పిస్తేనే రాజకీయ న్యాయం జరుగుతుంది అని ఆ దిశగా జగన్ ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. సామాజికంగా కూడా జగన్ బిసి,యస్ సి,ఎస్టీ, మైనారిటీలకు, ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు కూడా జగన్ ప్రభుత్వం మేలు చేస్తూ సామాజిక న్యాయం అందిస్తున్నారన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం అమలు పరిచేవారు మంచి పాలకులు అయితే రాజ్యాంగం మంచి రాజ్యాంగం అవుతుందని పేర్కొన్నారని, చెడ్డ పాలకులు చెడ్డ వారైతే రాజ్యాంగం చెడ్డదవుతుందని ఆనాడే పేర్కొన్నారని ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో రాజ్యాంగ స్ఫూర్తితో చక్కగా మధ్యవర్తులు లేని పాలనను అందిస్తూ రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజు, టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, నీలపల్లి అప్పారావు, బంటు బుజ్జిబాబు,పచ్చిపులుసు వీరబాబు, నక్కా వీరబ్రహ్మం, దత్తి శ్రీనివాసు, పడాల అచ్చారావు, కందికట్ల రాజు, చెరుకూరి రాజ్ కుమార్, బందిల భాస్కర్, కేతగిరి రఘు,పడాల శ్రీను,ఇసరపు సురేష్,జల్లి చిన్నారావు, మడికి చిన్ని, నీలపల్లి ప్రసాద్, నీలపల్లి విజయ్, కిల్లి పండు, పాకా సురేష్, నూకతట్టు నూరీడు, నలాది కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే నిజమైన దేశభక్తి



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు స్థానిక బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ నుసిమి గౌస్ పీర్ ఆధ్వర్యంలో సామాజిక చైతన్య సమితి ఇతర ప్రజా సంఘాలు కలిసి పాలాభిషేకం చేసి, డిసెంబర్ 6/12/2023 పోరుమామిళ్ల టౌన్ విజన్ కోచింగ్ సెంటర్ ప్రాంగణంలో బహుజన రాజ్యాంగ చైతన్య సభ కరపత్రాలను విడుదల చేసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించడం జరిగిందిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే నిజమని నిజమైన దేశభక్తిని భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత భారతదేశ పార్లమెంటరీ పరిపాలనకు భారతదేశంలోని ప్రజలు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంగా జీవించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మెన్ గా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ గారు అధ్యక్షుడిగా రాజ్యాంగాన్ని రాసుకునుటకు 289 మందితో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అందులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కీలక భూమిక పోషించి దాదాపుగా 5, 6 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా చదివి భారతదేశంలోని సాంఘిక భౌగోళిక ఆర్థిక విధానాలను అవకలనం చేసుకొని దాదాపుగా 5 6 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా పరిశీలన చేసి రెండు సంవత్సరాల 11 నెలలా 18 రోజులు కాలాన్ని వెచ్చించి లౌకిక ప్రజాస్వామ్యక గణతంత్ర భారత రాజ్యాంగాన్ని నిర్మించుకోవడం జరిగింది నిర్మించుకున్న రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలుపరచుకొనుటకు మనకు మనవే సమర్పించుకోవడం 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి రావడం జరిగిందిప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా పేరు గడిచినటు వంటి ఘనకీర్తి భారత రాజ్యాంగం దక్కుతుంది 350 ఆదికరణలు 12 షెడ్యూలతో అప్పుడు రాజ్యాంగం నిర్మాణం జరిగింది కాలానుగుణంగా రాజ్యాంగంలో శాసనాలను ఆధారం చేసుకుని సవరించడం జరిగింది అయినా భారతదేశంలో రాజ్యాంగం అమలు పరచడంలో పాలక నాయకత్వం పూర్తిగా విఫలమైందనే చెప్పాలి భారతదేశం రాజ్యాంగాన్ని ఏ సదుద్దేశంతో అయితే నిర్మించుకోవడం జరిగిందో ఆ సదుత్తేశాన్ని పక్కనపెట్టి సంక్షేమ పలాలంటూ పక్కదారి పట్టించడం కొంత నిరుత్సాహపరాల్సినటువంటి విషయంగా మనం పరిగణించాల్సినటువంటి అవసరం ఉన్నది కావున కుల మత వర్గా వర్ణ లింగ బేధాలు లేకుండా స్వేచ్ఛ సమానత్వం గా ముందుకు సాగాలంటే రాజ్యాంగమే అందుకు సరైనటువంటి మహత్యం అని భావించి రాజ్యాంగాన్ని అమలు పరచుకొనుటలో మనమందరం కూడా భారత పౌరులుగా మన బాధ్యతను నిర్వర్తించాలని దానికి అనుగుణంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే నిజమైన దేశభక్తిని మనం భావించాల్సిన అవసరం ఉన్నది ఈ కార్యక్రమంలో సామాజిక చైతన్య సమితి రాష్ట్ర కోశాధికారి పొగతోటి గంగయ్య బహుజన సమాజ్ పార్టీ నాయకులు బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గా ఇన్చార్జి నుసిమి గౌస్ పీర్ సామాజిక చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇరు పోతు శ్రీనివాసులు వర్మ భారత కమ్యూనిస్టు పార్టీ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు బద్వేల్ అంబేద్కర్ భవన నిర్మాణ నిర్వహణ కమిటీ అధ్యక్షులు కూకట్ల్పల్లి మురళి సామాజిక చైతన్య సమితి నాయకులు సుబ్బరాయుడు చంద్ర లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత దినోత్సవ వేడుకలు



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి:కడప జిల్లా పోరుమామిళ్ల మండలం అంబేద్కర్ సర్కిల్ నందు రాజ్యాంగ దినోత్సవ పండుగ సందర్భంగా మొదటగా అంబేద్కర్ విగ్రహముకు పూలమాల వేయడం జరిగింది ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలు అందరూ ఏకమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగనిబట్టి నడుచుకోవాలని కొంతమంది దళిత నాయకులు తెలియజేశారు స్వతంత్రంగా ఓటు వేసే దానికి కూడా అర్హత లేని వారికి స్వంతంగా ఓటు హక్కు అవకాశం కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రపంచమంతటా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా చేసుకోవడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరువీధిజయరాములు టీచర్ మరియు తంగెళ్ల టీచర్ సిద్దయ్య ముత్యాల ప్రసాద్ లక్కిలేనిమల్లికార్జున వ్యవసాయక కార్మిక సంఘం మండల అధ్యక్షులు వీరయ్య సంగటి సువార్తయ్య మరియు దళిత నాయకులు పాల్గొని భారత రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబేద్కర్‌పై గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు భారత కరెన్సీ పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించే వరకు పోరాడాలి

**ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ రాజసాధనకమిటీచైర్మన్కాల్వ రవి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 26.( ప్రజా పాలన ప్రతినిధి): రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి ఆధ్వర్యంలో స్థానిక నరసరావుపేట ప్రకాష్ నగర్ కాల్వ రవి ఇంటి దగ్గర నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ గా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా కాల్వ రవి మాట్లాడుతూ అణగారిన వర్గాల అశ్యజ్యోతి భారత దేశానికి దిక్సూచి అయినటువంటి అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత దేశంలో ఉన్న ప్రతి అంబేద్కర్ వాదికి భారత దేశంలో ఉన్న ప్రతి పౌరుడికి ఆంధ్ర ఎమ్మార్పీఎస్ మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ నుంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు అంబేద్కర్ భారతదేశానికి భారతదేశంలో ఉన్న ప్రజల అందరి కొరకు రాజ్యాంగాన్ని నిర్మిస్తూ ఆ రాజ్యాంగం భారతదేశానికి అదించినటువంటి ఈరోజుని రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించుకోవడం చాలా సంతోషకరం అని అన్నారు. ఈరోజు అంబేద్కర్ కి నివాళులు అర్పించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ కోసం ఫోటోలు దిగటం లేదా పబ్లిసిటీ కోసం కాదు మీకు నిజం గా అంబేద్కర్ మీద చిత్తశుద్ధి ఉంటే అంబేద్కర్ మీద అభిమానం ఉంటే ఆయన మీద గౌరవం ఉన్న ప్రతి పార్టీ గానీ ప్రతి నాయకుడు గానీ ఏ ఒక్కరు ఐనా సరే అంబేద్కర్ చిత్రపటాన్ని ఇండియన్ కరెన్సీ పై ముద్రించాలని వేము కోరుతున్నామని అన్నారు. భారతదేశంలో మొట్ట మొదట సారిగా 12 సంవత్సరాల నుంచి ఉద్యమం చేస్తున్నామని ఆ ఉద్యమం బలపరచడానికి ఈ ఉద్యమం ముందుకు తీసుకెళ్లాలని ఈ డిమాండ్ నిరవెరే విధంగా మీరు అందరూ కృషి చెయ్యాలని ప్రతి ఒక్కరికి కాల్వ రవి పిలుపునిచ్చారు . అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ ఆయనని వారసులమని చెప్పుకుంటున్న ప్రతి ఒక్కరినీ కాల్వ రవి ప్రశ్నించారు అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ ఉద్యమాలు చేస్తున్న మనం అంబేద్కర్ వారసులు అని చెప్పుకుంటున్న మనము ఆయన పేరును వాడుకుంటున్నాము అదేవిధంగా ఆయన రాసిన రాజ్యాంగం పొలాలను అనుభవిస్తున్నాము ఆయన మీద నిజంగా మీకు ప్రేమ ఉంటే అంబేద్కర్ చిత్రపటాన్ని ఇండియన్ కరెన్సీ పై ముద్రించాలని మీరు ఎందుకు మాట్లాడలేకపోతున్నారని మి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కాల్వ రవి ప్రశ్నించారు. అధికారంలో ఉన్న రాజ్యాంగఫలాలు అనుభవిస్తున్న నాయకులకు ఎలాగో సిగ్గులేదు వాళ్లు మాట్లాడరు కాబట్టి ఎమ్మార్పీఎస్ అని చెప్పుకుంటున్న అన్ని సంఘాలు మాల మహానాడు అని చెప్పుకుంటున్నాను అన్ని సంఘాలు మరియు అన్ని దళిత సంఘాలు ఈ విషయంపై నాతో కలిసి పోరాడాలని ప్రతి ఒక్కరికి కాల్వ రవి పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టో లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఇండియన్ కరెన్సీ పై నిద్రించే అంశాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. నరసరావుపేట శాసనసభ్యులు ఇంటిని ముట్టడిస్తాం నరసరావుపేట మొదలుకొని అన్ని జిల్లాల అందరి ఎమ్మెల్యేలు ఎంపీలు ఇల్లు మంత్రుల ఇల్లు అదేవిధంగా ముఖ్యమంత్రి ఇల్లును కూడా ముట్టడిస్తామని కాల్వ రవి హెచ్చరికలు జారీ చేశారు ఇది పార్టీలకి కులాలకి మతాలకి అతీతంగా అంబేద్కర్ కోసం చేస్తున్నాం కాబట్టి ప్రతి ఒక్కరూ మద్దతు తెలియజేయాలని కోరుకుంటున్నాము అని అన్నారు .అంబేద్కర్ ఫోటో కరెన్సీ మీద ముద్రించాలని ఈ యొక్క బీజం నాటుకుంది నరసరావుపేటలో కాబట్టి ప్రజా ప్రతినిధిల ఇల్లును నరసరావుపేట నుండి మొదలుకొని రాష్ట్ర వ్యాప్తంగా ముట్టడిస్తామని తెలియజేశారు .కాబట్టి అన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టో లో ఈ అంశం పెట్టాలని ఇది నెరవేరే విధంగా కృషి చేయాలని కాల్వ రవి ప్రతి ఒక్క పార్టీకి డిమాండ్ చేశారు . రెండు రోజుల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ పై ముద్రించే అంశంపై మా కార్యచరణను ప్రెస్ మీట్ పెట్టి తెలియజేస్తామని కాల్వ రవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ నరసరావుపేట నియోజకవర్గం అధ్యక్షురాలు దొడ్డ ఇందిరా , బొమ్మ రాజశేఖర్ , వేములయ్య , బొమ్మ విజయ్ , భాష , సునీల్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు

## దేశాన్ని ఒకే తాటిపై నడిపించేది రాజ్యాంగం

**అంబేద్కర్ కాలనీ (ఏ ఎం ఎల్ నగర్) నాయకులు ప్రశంసలు**



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి:ప్రపంచంలోనే భారతదేశం మొత్తం పెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఈ దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం మనదని అంబేద్కర్ కాలనీ నాయకులు మౌలాలి, ఏసోబు, అన్నారుపట్టణంలోని ఏ.ఎం. ఎల్. నగర్ నందు ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు, ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీ నాయకులు మాట్లాడుతూ,అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని తయారు చేసి నవంబర్ 26న పార్లమెంటులో సమర్పించిన సందర్భంగా ఈరోజు భారత రాజ్యాంగ దినోత్సవం అందరం సంతోషంగా జరుపుకుంటున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో "అంబేద్కర్ కాలనీ ," నాయకులు చిన్నయ్య, జయరాజు, ప్రసాదు, నరసింహులు, లక్ష్మయ్య, నాగరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



పల్నాడు జిల్లా .నరసరావుపేట .నవంబర్ 26( ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య నిర్వహించారు.భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన లినరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ..ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్య దినోత్సవం తెలుసు...గణతంత్ర దినోత్సవం తెలుసు...మరి రాజ్యాంగ దినోత్సవం అంటే ఏంటి ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటారు అని ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవంగా కూడా జరుపుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు నాయకులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు, వార్డు, ఇన్చార్జీలు మరియు ఎస్సీ, ఎస్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్జీవో కాలనీలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట పట్టణంలోని ఎన్జీవో కాలనీలో శనివారం బాబు ష్యూరిటీ,భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులో 53 జైల్లో ఉండి విడుదలైన సందర్భంగా చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జి డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమం ఎనీవో కాలనీలో ఆరోసారి నిర్వహిస్తున్నామని చెప్పారు.ప్రతి కార్యక్రమాన్ని కాలనీలో విజయవంతం చేశారని అన్నారు.టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మినీ మ్యానిఫెస్టో గురించి వివరించారు.టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాదు,తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు కోట నాగ సుధీర్,రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు,మాజీ కౌన్సిలర్ కొండ్రుకుంట లక్ష్మి,కృష్ణ,కావూరి శ్రీనివాస్ రావు,చిక్కిలి మస్తాన్ వలి,కనుమూరి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ (బాల బాలికల) అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్ షిప్ -2023 ప్రారంభోత్సవం.

**ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా నరసరావుపేట నవంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట పట్టణంలోని స్థానిక లింగంగుంట శంకరభారతీ పురం జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఈ రోజు 33వ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ (బాల బాలికల) అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్ షిప్ -2023 మూడు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమానికి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శంకరభారతీ పురం జిల్లా పరిషత్ హైస్కూల్ లో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం జెండా వందనం చేశారు. అనంతరం అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్ 2023 పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు సంస్కృతి రంగాల్లో రాణించాలని నిరంతరం తరగతి గదిలో పరీక్షలకు సిద్ధం కావడం వంటి ఒత్తులు నుండి విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని తెలిపారు. ఈ పోటీలు మూడు రోజులు పాటు నిర్వహించినట్లు వివిధ జిల్లాల నుంచి వచ్చిన బల బాలికలు వసతులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించే విధంగా పోటీలను నిర్వహించడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులకు పాఠశాల ప్రిన్సిపల్ కి మరియు ఉపాధ్యాయులకు నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు అనంతరం వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాల బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల పి ఈ టి లు, ప్రిన్సిపల్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు మరియు జిల్లా ఖోఖో అధ్యక్షులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల ఎంపీపీ గారు, జడ్పిటిసి గారు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుక




నరసాపురం, నవంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని రాజ్యాంగ ఆవిర్భావ సందర్భాన్ని వివరించి రాజ్యాంగాన్ని తయారు చేసే క్రతువులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని, రాజ్యాంగ ఔన్నత్యాన్ని వివరించారు. రాజ్యాంగ పీఠికలోని అంశాలను సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, పలువురు కౌన్సిలర్లు, నాయకులు ఏడిద కోట సత్యనారాయణ, కావలి నాని, కాకిలేటి ఆనంద్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి, మునిసిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నితిన్ “ఎక్స్ట్రార్డినరీ మ్యాన్” ట్రైలర్ లాంచ్ వేదిక ఖరారు.!

మన టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు వక్కంతం వంశీ కాంబినేషన్ లో తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ ఎంటర్టైనర్ చిత్రం “ఎక్స్ట్రార్డినరీ మ్యాన్”. ఇప్పటికే వచ్చిన పాటలు అలాగే టీజర్ కి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. దీనితో సినిమాపై కూడా మంచి అంచనాలు నెలకొనగా అలాగే ముందు అయితే ట్రైలర్ కోసం ఇప్పుడు అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి మేకర్స్ ఆల్రెడీ ఈ ట్రైలర్ కోసం ఈ నవంబర్ 27 డేట్ లాక్ చేయగా ఇప్పుడు ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కి వేదికని ఫిక్స్ చేసేసారు. హైదరాబాద్ ప్రసాద్స్ పి సి ఎక్స్ లో అయితే సాయంత్రం 4 గంటల సమయంలో ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ని చేస్తున్నట్టుగా మేకర్స్ అనౌన్స్ చేశారు. సో ఆరోజు సాయంత్రం 4 గంటల తర్వాతే ఈ సినిమా ట్రైలర్ బయటకి వస్తుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి హరీష్ జైరాజ్ సంగీతం అందించగా శ్రేష్ఠ్ మూవీస్ మరియు రుచిర ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.




# సుధీర్ కోసం ప్రభాస్..!




ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన అవైటెడ్ చిత్రం “సలార్” కోసం అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ భారీ చిత్రం ప్రమోషన్స్ స్టార్ట్ కానుండగా హీరో ప్రభాస్ అయితే ఇప్పుడు యంగ్ హీరో నైట్రో స్టార్ సుధీర్ బాబు కోసం తన ప్రెజెన్స్ ని అందించబోతున్నట్టుగా ఇప్పుడు కన్ఫర్మ్ అయ్యింది. సుధీర్ బాబు హీరోగా ఇప్పుడు చేస్తున్న మరో వినూత్న చిత్రం “హరోం హరా’. మరి ఈ సినిమా తెలుగు టీజర్ కోసం అయితే మేకర్స్ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రెజెన్స్ ని అయితే తీసుకున్నారు. ఈ నవంబర్ 27 న మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకి అయితే ఈ సినిమా టీజర్ ని ప్రభాస్ చేత లాంచ్ చేస్తున్నట్టుగా మేకర్స్ ఇప్పుడు కన్ఫర్మ్ చేశారు. మరి ఈ టీజర్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి జ్ఞాన సాగర్ దర్శకత్వం వహిస్తుండగా మాళవిక శర్మ హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు. శ్రీ సుబ్రహ్మణ్య సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# తమన్నాతో పెళ్లి ప్లాన్.. విజయ్‌వర్మ ఏమన్నాడు?



గత కొంతకాలంగా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో తమన్నా భాటియాతో డేటింగ్ హాట్ టాపిక్ గా మారుతోంది. ఈ జంట యూత్ కి ప్రధాన జంట లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. సోషల్ మీడియాల్లో, పబ్లిక్ వేదికలపైనా ఒకరిపై ఒకరు తమ ప్రేమను వ్యక్తం చేయడానికి వెనుకాడడం లేదు. త్వరలో తమన్నాను పెళ్లి చేసుకునే ఆలోచన ఉందా? అని విజయ్ ని ఇటీవల మీడియా ప్రతినిధి ఒకరు అడిగారు. ఢిల్లీలో జరిగిన సాహితీ ఆజ్ తక్ కార్యక్రమంలో విజయ్ తన పెళ్లి విషయమై ఓపెనయ్యాడు. అంతేకాదు అతడు చేసిన ఒక వ్యాఖ్య దుమారంగా మారింది. తనను పెళ్లి చేసుకోవడం ఏ అమ్మాయికి ఇష్టం లేదని విజయ్ చమత్కరించాడు. “కోయి లడ్కీ నహీ చాహ్తీ కి మై షాదీ కరూ, పెహ్లీ బాత్ తో! నా తో ఇస్కా జవాబ్ మై మాతాజీ కో దే పాట హున్ నా కిసీ ఔర్ కో (మొదట, ఏ అమ్మాయి నన్ను పెళ్లి చేసుకోవాలని కోరుకోదు. నేను ఈ ప్రశ్నకు సమాధానం నా తల్లికి లేదా మరెవరికీ ఇవ్వను)” అని అన్నాడు. ఇదిలా ఉంటే తమన్నా-విజయ్ వర్మ త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్నారని, తమ సంబంధాన్ని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారని కొన్ని మీడియాలలో కథనాలొచ్చాయి. ఒక పోర్టల్‌లోని కథనం ప్రకారం.. తమన్నా - విజయ్ పెళ్లి చేసుకోవడాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నారు అని కూడా ప్రచారమైంది. తమన్నా పెళ్లి చేసుకోవాలని తల్లిదండ్రుల నుంచి ఒత్తిడికి లోనవుతున్నట్లు ఒక రిపోర్టు ఇటీవల పేర్కొంది. భోళా శంకర్‌లో చిరంజీవితో, రజనీ కాంత్ జైలర్ లో కావలా పాటలో కనిపించిన తర్వాత తమన్నా ఏ కొత్త చిత్రానికి సంతకం చేయ లేదని కూడా పేర్కొంది. అయితే తమన్నా - విజయ్‌ల వివాహ ప్రణాళికకు సంబంధించి ఇప్పటివరకు అధికారిక ధృవీకరణ లేదు. అతడు ఇప్పట్లో పెళ్లి లేదని ధృవీకరిస్తూనే, లైఫ్ లో ఇప్పుడు తన ఉత్తమ సమయాన్ని గడుపుతున్నానని ‘మాన్‌సూన్ షూట్‌అవుట్’ (2013) థియేట్రికల్ విడుదల కోసం తాను వేచి చూస్తున్నానని తెలిపాడు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రశంసలు అందుకున్న తర్వాత, తన జీవితం ఒక్కసారిగా మారిపోతుందని అనుకున్నా కానీ అది జరగలేదని కూడా అన్నాడు. విజయ్ మీర్జాపూర్‌లో తన నటన గురించి కూడా మాట్లాడాడు. తాను పంకజ్ త్రిపాఠిని కాపీ చేయడానికి ప్రయత్నించానని, టోన్ -యాసను సరిగ్గా పొందడానికి అతడి వీడియోలను చూశానని చెప్పాడు. విజయ్ చివరిసారిగా సుజోయ్ ఘోష్ తెరకెక్కించిన నెట్‌ఫ్లిక్స్ చిత్రం ‘జానే జాన్’లో పోలీసు అధికారి పాత్రలో కనిపించాడు. ఇందులో జైదీప్ అహ్లావత్ , కరీనా కపూర్ కూడా నటించారు. తదుపరి సూర్య 43 లో కనిపించనున్నాడు. ఇందులో నజ్రియా - ఫహద్ -దుల్కర్ సల్మాన్‌లతో స్క్రీన్ ని షేర్ చేసుకుంటాడు.

# ‘పుష్ప2’.. రజినీకాంత్ ని మించి బన్నీ రెమ్యూనరేషన్?



పాన్ ఇండియా ట్రెండ్ వచ్చినప్పటి నుంచి అగ్ర హీరోల రెమ్యూనరేషన్స్ ఏ రేంజ్ లో ఉంటున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ మధ్య యంగ్ హీరోలు కూడా సినిమా బ్లాక్ బస్టర్ అయితే వెంటనే పారితోషకాలు పెంచేస్తున్నారు. ఈ రెమ్యూనరేషన్స్ విషయంలో మరో కొత్త ట్రెండ్ కూడా వచ్చింది. అదేంటంటే పారితోషికం కింద లాభాల్లో వాటా తీసుకోవడం. ఈమధ్య కొందరు స్టార్ హీరోలు రెమ్యూనరేషన్ కింద లాభాల్లో వాటాలు తీసుకుంటున్నారు. తాజాగా ఈ లిస్ట్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా చేరిపోయారు. పుష్ప: ది రైజ్ మూవీతో ఇండియా స్టార్ గా గుర్తింపు తెచ్చుకోవడం తోపాటు బెస్ట్ యాక్టర్ గా నేషనల్ అవార్డు అందుకున్న బన్నీ ‘పుష్ప 2’ కోసం గట్టిగా కష్టపడుతున్నాడు. ప్రస్తుతం ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. మైత్రి నిర్మాతలు ఖర్చుకి ఏమాత్రం వెనకాడకుండా భారీ బడ్జెట్ పెడుతున్నారు. దాదాపు రూ.400 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. పార్ట్-1 కి వచ్చిన సక్సెస్ ని చూసి పుష్ప 2 ని పాన్ వరల్డ్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీ కోసం బన్నీ తన రెమ్యునరేషన్ ని ఒక ఫిగర్ లాగా కాకుండా వచ్చే రెవెన్యూలో పర్సంటేజ్ లాగా తీసుకునేలా ఒప్పందం చేసుకున్నాడనే న్యూస్ ఫిలిం సర్కిల్స్ లో హాట్ టాపిక్ గా మారింది. దాని ప్రకారం ‘పుష్ప 2’ కి జరిగే బిజినెస్ లో 33% అల్లు అర్జున్ కి ఇచ్చేలా అగ్రిమెంట్ కూడా కంప్లీట్ అయిందట. అంటే ఉదాహరణకు ‘పుష్ప 2’ థియేటర్, ఓటీటీ, శాటిలైట్, ఆడియో, డిజిటల్, డబ్బింగ్ అన్ని కలుపుకొని మొత్తం వెయ్యి కోట్ల బిజినెస్ చేస్తే అందులో 33% అంటే 300 కోట్లకు పైగా బన్నీ అకౌంట్ లోకి వెళ్ళిపోతాయి. ఇదే కనుక నిజమైతే ఇండియాలోనే అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకున్న హీరోగా బన్నీ టాప్ ప్లేస్ కి చేరడం ఖాయం. ఇప్పటివరకు సౌత్ ఇండియాలో సూపర్ స్టార్ రజినీకాంత్ ఒక్క సినిమా కోసం రూ.210 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడు. అంటే ‘పుష్ప2’ తో బన్నీ రజనీకాంత్ రికార్డు బ్రేక్ చేయడం గ్యారెంటీ. ప్రస్తుతం ఈ విషయంపై అధికారిక సమాచారం లేనప్పటికీ మెగా, అల్లు వర్గాల్లో దీని గురించే పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది.

ఇక ‘పుష్ప2’ పై కూడా ఓ రేంజ్ లో హైప్ నెలకొంది. కాబట్టి సినిమా బిజినెస్ కూడా భారీగా ఉండబోతోంది. ముఖ్యంగా బాలీవుడ్ లో ఈ సినిమాకి ఉన్న డిమాండ్ అంతా కాదు. పార్ట్-1 రూ.100 కోట్ల గ్రాస్ వసూలు చేయడంతో పుష్ప2 కోసం నార్త్ బయ్యర్లు క్యూ కడుతున్నారు. రిలీజ్ కి ఇంకా టైం ఉండడంతో నిర్మాతలు ఇంకా బిజినెస్ డీల్స్ క్లోజ్ చేయలేదు.

# ‘హాయ్ నాన్న’ సెన్సార్ రిపోర్ట్.. రన్ టైమ్ ఎంత? ‘



‘దసరా’ వంటి పాన్ ఇండియా సక్సెస్ తరువాత నాచురల్ స్టార్ నాని నటించిన లేటెస్ట్ మూవీ ‘హాయ్ నాన్న’. టీజర్, సాంగ్స్, ట్రైలర్ తో ఆడియన్స్ లో భారీ హైప్ క్రియేట్ చేసుకున్న ఈ మూవీ అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకొని డిసెంబర్ 7న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ పనులు పూర్తయ్యాయి. హాయ్ నాన్న మూవీ కి సెన్సార్ యూనిట్ క్లీన్ యు సర్టిఫికెట్ ఇచ్చింది. సుమారు 155 నిమిషాల రన్ టైమ్ తో ఈ సినిమా ఉండబోతోంది. కాదా ఈ సినిమాకి సెన్సార్ బోర్డు పాజిటివ్ ఫీడ్ బ్యాక్ ఇచ్చింది. సినిమా చాలా అద్భుతంగా ఉందని, ముఖ్యంగా సినిమాలో ఫాదర్ అండ్ డాటర్ బాండింగ్ ని చాలా ఎమోషనల్ గా చూపించారట. అంతేకాదు సినిమాలో కొన్ని మేజర్ ఎమోషనల్ సీక్వెన్స్ లు సెన్సార్ సభ్యులను సైతం కంటతడి పెట్టించాయని అంటున్నారు. ఖచ్చితంగా థియేటర్స్ లో విడుదలయ్యాక ఈ సినిమా ఆడియన్స్ ని బాగా మెప్పిస్తుందని సినిమా చూసిన సెన్సార్ టీమ్ చెబుతోంది. సెన్సార్ టాక్ తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరిగాయి. కాగా ఇప్పటివరకు విడుదలైన హాయ్ నాన్న సాంగ్స్ సినీ లవర్స్ ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే నాని తెలుగులో నాన్ స్టాప్ ప్రమోషన్స్ తో తెగ బిజీగా ఉన్నాడు. పాన్ ఇండియా రిలీజ్ కాబట్టి అన్ని భాషల్లో ప్రమోషన్స్ ప్లాన్ చేశారు. దాంతోపాటు విడుదలకు ఒక్కరోజు ముందు అంటే డిసెంబర్ 6న పెయిడ్ ప్రీమియర్ కూడా ప్లాన్ చేశారట. నాని అండ్ మూవీ టీమ్ అంతా సినిమాపై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తోంది. ఇక తాజాగా హాయ్ నాన్న సెన్సార్ రిపోర్ట్ బయటికి రావడంతో సినిమాపై మరింత పాజిటివ్ హైప్ ఏర్పడింది. శౌర్యువ్ అనే నూతన దర్శకుడు తెరకెక్కించిన ఈ చిత్రంలో నాని సరసన మృణాల్ ఠాగూర్ హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే సినిమాలో నాని కూతురుగా కియారా ఖన్నా కనిపించనుంది. మరో హీరోయిన్ శృతిహాసన్ కీలక పాత్ర పోషిస్తుంది. మలయాళ నటుడు జయరాం, ప్రియదర్శి తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. హేషం అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మోహన్ చెరుకూరి, డా. విజేందర్ రెడ్డి తీగల, మూర్తి కేవీఎస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES “D.NO : 3-88, “C/O CHANDRA THEATER,“ GOSALA VILLAGE, “MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151.“MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.